# బీఆర్ఎస్‌లోకి చేరిన సంభాని చంద్రశేఖర్



హైదరాబాద్,నవంబర్9 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో వెల్లువలా చేరుతున్నారు. తాజాగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంభాని చంద్రశేఖర్ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..తన 50 ఏళ్ల కాంగ్రెస్ జీవితానికి కాంగ్రెస్ పార్టీలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు, తాను ఖమ్మం జిల్లాతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపునకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కత్తులు, తుపాకులు లేకుండా రేవంత్ రెడ్డి హత్య చేయగలరు



ఆదిలాబాద్,నవంబర్9 : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాజకీయ వ్యభిచారిగా వ్యవహరిస్తున్నారని టికెట్లు అమ్ముకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే డబ్బులు దోచుకుంటున్నారని కాంగ్రెస్‌కు ఇటీవలే రాజీనామా చేసిన జిల్లా నాయకులు సాజిద్ ఖాన్, సుజాత, సంజీవరెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. తుపాకీ, కత్తులు లేకుండా హత్యలు చేసే వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిదర్శనం బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్ టికెట్ మార్పే నిదర్శ నమన్నారు.నియోజకవర్గంలో 11 రోజులపాటు ప్రచారం చేసి డబ్బులు ఖర్చు చేసిన వ్యక్తికి బీ ఫాం ఇవ్వలేదు. ఆదిలాబాద్ పర్యటనలో రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలు మాట్లాడారు. కంది శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తానని రామచంద్రారెడ్డి ఏనాడు చెప్పలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై మేము సవాల్ చేస్తున్నాం. పెద్దమ్మ గుడి వద్ద రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలన్నారు. రేవంత్ సభలో మాజీ మంత్రి స్వర్గీయ రామచంద్ర రెడ్డి ఫొటోకు నివాళులర్పించలేదు. ఆయన గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. రేపు ఇండిపెండెంట్ అభ్యర్థిగా సంజీవరెడ్డి నామినేషన్ వేస్తున్నారని స్పష్టం చేశారు.

# కావాలనే తప్పుడు ప్రచారాలు : ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి



పెద్దపల్లి,నవంబర్9 : తెలంగాణ ప్రభుత్వాన్ని, కాళేశ్వరం ప్రాజెక్టును అప్రదిష్ట పాలు చేయడమే లక్ష్యంగా ఢిల్లీ పెద్దల ఆదేశాలతో అధికారులు నివేది కను రూపొందించినట్టుగా కనబడుతున్నదని ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ రెండు పిల్లర్ల కుంగుబాటుపై పెద్దపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాగునీటి శాఖ అక్టోబర్ 25, 29 తేదీలలో, నవంబర్ 1 న సమర్పించిన సమాచారాన్ని సమగ్రంగా అధ్యయనం చేయకుండానే హడావుడిగా నివేదికను రూపొందించినట్టుగా కనబడుతున్నదని ఆరోపించారు. వారు అడిగిన 20 అంశాలకు గానూ 17 అంశాలకు సంబంధించిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందించినట్లు వివరించారు. మిగతా 3 అంశాలకు సంబందించిన సమాచారం త్వరలో సమర్పిస్తామని పేర్కొన్నారు. వాటి కోసం వేచి చూడకుండానే హడావుడిగా నివేదికను వండి వార్చడంలో వారి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బ్యారేజీ పిల్లర్లు కుంగి పోవడానికి ఒకటి కాదు అనేక కారణాలు ఉన్నాయని.. ప్లానింగ్, డిజైనింగ్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, నిర్వాహణ లోపాలు అంటూ నివేదికలో రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నమే తప్పా బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో నివేదిక విఫలమైందన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్



చెన్నూరు,నవంబర్9 : అసెంబ్లీలో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ మంచిర్యాల జిల్లా చెన్నూరులో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి చెన్నూరు పట్టణంలోని ఆర్వో కార్యాలయానికి వెళ్లిన సుమన్.. నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే బాల్క సుమన్ తరఫున రెండో సెట్ నామినేషన్‌ను మాజీ మంత్రి బోడ జనార్దన్ చెన్నూరు పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో దాఖలు చేశారు. ఆయనవెంట చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ భైస ప్రభాకర్, సీనియర్ నాయకులు రిక్కుల మధుకర్, రామ్ లాల్ ఉన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు చెన్నూరు పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

# ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్,నవంబర్9 : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ దాఖలు కంటే ముందు మంత్రి తన నివాసంలో ప్రత్యేక పూజలు చేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నిర్మల్ పట్టణం ఎటు చూసినా గులాబీమయంగా మారింది. అడుగడుగునా ప్రజలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ సీరియస్

హైదరాబాద్,నవంబర్9 : కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడుల విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఐటీ దాడులకు కాంగ్రెస్ భయపడేది లేదన్నారు. పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఐటీ అధికారులు పెద్దఎత్తున దాడులు చేస్తూ భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ఇది బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న రాజకీయ కుట్రగా అభివర్ణించారు. ఇలాంటి రాజకీయ బెదిరింపులకు కాంగ్రెస్ నాయకులు భయపడబోరని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ అంతా అండగా ఉంటుందన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకులను ఐటీ టార్గెట్‌గా చేసుకొని దాడులు చేస్తోందన్నారు. గత వారం రోజుల నుంచి కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లో మాత్రమే ఐటీ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సిరిసిల్ల ప్రజలు తల ఎత్తుకునేలా చేశా : మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల,నవంబర్9 : నాకు రాజకీయ భిక్షని ప్రసాదించిన నియోజకవర్గం సిరిసిల్ల. సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతోనే గెలిచి సిరిసిల్ల అభివృద్ధి చేసాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో ఉన్న కేటీఆర్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. సిరిసిల్ల నుంచి కేటీఆర్ ఐదోసారి బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు కంటే ముందు కేటీఆర్ ప్రగతి భవన్‌లో ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆయన మాట్లాడుతూ..సిరిసిల్ల జిల్లా ప్రజలు తల ఎత్తుకునే విధంగా పనిచేసాను. ఎట్లుండే సిరిసిల్ల ఇప్పుడు ఎలా అయిందనేది ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో సిరిసిల్ల అభివృద్ధిలోనే ముందున్నది. కేసీఆర్ ఆశీర్వాదంతో తొమ్మిది ఏండ్లు మంత్రిగా పనిచేసాను. గౌరవ మెజారిటీతో తిరిగి గెలిపిస్తారని నమ్మకం ఉందన్నారు. తానే క్యాండెట్ అనే విధంగా ప్రజలు నాలుగుసార్లు గెలిపించారు. ఇంటింటికి ప్రగతి నివేదికలు పంపుతామన్నారు. నేను సిరిసిల్లకి ఏం చేసాను, కాంగ్రెస్, బీజేపీ ఏం చేశాయో చూడాలన్నారు. రాజీలేని పోరాటం చేస్తున్న కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ దండయాత్ర కు వస్తున్నాయని మండిపడ్డారు. గుజరాతీ వారు దండయాత్ర చేయడానికి వస్తే ఊరుకుందమా? చేవలెని, సాతగాని వాళ్లు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాలా..కన్నీళ్ళు కావాలా..నీళ్లు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నడూ కులం, మతం పేరుతో కుంపట్లు పెట్టలేదని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కులం, మతం అంటున్నారు. కులపిచ్చి, మతపిచ్చి ఉన్న నాయకులు మనకు అవసరమా? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీ వాడు వచ్చి దండయాత్ర చేస్తుంటే ఊరుకుందమా? తాత్కలిక పైసలు, మందుకు లొంగిపోతే దీర్ఘకాలం బాధపడుతామన్నారు. తెలంగాణ గొంతుక పోగొట్టుకుంటే మళ్లీ బాధపడాల్సి వస్తదని ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటే కష్టాలు తీరుతాయన్నారు.

# నామినేషన్ పత్రాలను సమర్పించిన కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక,నవంబర్9 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకలో నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ నుంచి అంబులెన్సులో దుబ్బాకకు చేరుకున్న ఆయన.. వీల్ చైర్‌లో వెళ్లి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు దుబ్బాక పట్టణంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అక్టోబర్ 30న సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. మిరుదొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా చెపాల్య గ్రామానికి చెందిన గటాని రాజు.. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని పొత్తికడుపులో కత్తితో పొడిచాడు. దీంతో ఆయనను హుటాహుటిన గజ్వేల్ దవాఖానకు తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం అక్కడికి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లారు. దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం దవాఖాన నుంచి అంబులెన్సులో దుబ్బాకకు వెళ్లారు.

**పక్కా ప్లాన్‌తో హత్యాయత్నం**

దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు మిరుదొడ్డి మండలం చెప్యాల గ్రామానికి చెందిన గటాని రాజుగా గుర్తించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజు ఇటీవల బీజేపీ నాయకులతో సంబంధాలు పెంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఓపక్క రాజకీయం.. మరో పక్క యూట్యూబ్ చానల్ (వీ90 న్యూస్) రిపోర్టర్‌గా పని చేస్తున్నా డు. వివాదాస్పదుడిగా రాజుపై పలు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కోచోట ఒక్కో రకంగా జర్నలిస్టునంటూ.. రాజకీయ నేతనంటూ పలువురిని బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేసేవాడని స్థానికులు చెబుతు న్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి రాజుకు మధ్యన ఎలాంటి సంబంధాలు లేవు. ఎంపీని హత్య చేసేందుకు రాజును ఇతర రాజకీయ పార్టీల నాయకులు పురమాయించారా .. లేక పావుగా వాడుకున్నారా అనే సందేహాలు లేవనెత్తుతున్నాయి. సోమవారం దౌల్తాబాద్ మం దలం సూరంపల్లిలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ప్రచారం ముగిసిన వెంటనే కవరేజీకి వచ్చిన స్థానిక పాత్రికేయులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. రాజు ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని అనుసరిస్తూ పాస్టర్ రం గయ్య ఇంటి వద్దకు వెళ్లాడు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని విష్ చేస్తున్నట్లు నటిస్తూ.. రాజు తన ప్యాంట్ జేబులో దాచుకున్న కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డాడు.

# నువ్వేక మాజీ సీఎంవే..



**(మొదటిపేజీ తరువాయి)**

ఎంపీ బండి సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా రమేశ్ రాథోడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జన్నారంలో "సింహగర్జన" పేరుతో నిర్వహించిన బహిరంగ సభకు బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. వేలాది మంది ప్రజలు ఈ సభకు తరలివచ్చారు. జై బీజేపీ. జైజై బండి సంజయ్.. భారత మాతాకీ జై, హిందూ టైగర్ జిందాబాద్ అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. సీఎం సీఎం అంటూ పదేపదే నినాదాలు చేస్తున్న కార్యకర్తలను బండి సంజయ్ వారించారు. పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు బీసీని సీఎం చేయడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకుముందు ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు.. ముఖ్యాంశాలు ఖానాపూర్ రమేశ్ రాథోడ్ కంచుకోట. రాథోడ్ గెలుపు పక్కా బీఆర్ఎస్ నేతల ముఖాలు ఇక్కడ చెల్లడం లేదు. కాంగ్రెస్ కాసులకు అమ్ముడుపోయే పార్టీ. పొరపాటున రెండు పార్టీలు అధికారంలోకి వస్తే కొద్దిరోజుల్లోనే ఆ ప్రభుత్వాలు కూలిపోతాయి. ఎందుకంటే కాంగ్రెస్ లో సీఎం సీటు కొట్లాట మొదలైతది. బీఆర్ఎస్ లో కేటీఆర్ సీఎం అయితే ఆ పార్టీలో ఎవరూ మిగలరు. రాష్ట్రంలో సుస్థిర పాలన కొనసాగాలన్నా పదేపదే ఎన్నికలు రాకుండా నివారించాలన్నా బీజేపీ అధికారం రావాల్సిన అవసరం ఉంది.ఏ సర్వే చూసినా బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలియడంతో కేసీఆర్ దుష్టపన్నాగాలు పన్నుతున్నారు. కాంగ్రెసోళ్లకు పైసలిచ్చి గెలిపించుకోవాలని చూస్తున్నారు. కేసీఆర్ ఎన్ని చేసినా డిసెంబర్ 3న కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కాబోతున్నరు. వాస్తవాలు మాట్లాడుతుంటే కేసీఆర్ కొడుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. అమెరికాలో నెలకు కోటి రూపాయల జీతం తీసుకునేవాడట.. అమెరికాలో చిప్పలు కడిగేటోడికి కోటి రూపాయలు ఎవరిస్తారు? మీ అయ్య లేకుండా నిన్ను కుక్కలు కూడా దేఖవ్. నెలకు కోటి సంపాదించానని చెప్పి అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న సంగతి ఎందుకు చెప్పడం లేదు? రాష్ట్రాన్ని లూటీ చేసి ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దొబ్బి తెలంగాణను అప్పులపాల్జేసిండు. పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర రూపాయల అప్పు చేసిండు.. కేసీఆర్ దుష్టపాలన పుణ్యమా అని జీతాలిచ్చే పరిస్థితి లేదు. నిన్న సీఎం అంటున్నడు.. గిరిజనేతరులకు పోడు పట్టాలిస్తాడట సిగ్గుండాలే.. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజనులకు పోడు పట్టాలే ఇవ్వలేదు. కొత్తగా గిరిజనేతరులకు పట్టాలిస్తామని చెబుతూ గిరిజన, గిరిజనేతర ప్రజల మధ్య కొట్లాట పెట్టాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నడు.

# అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ

**(మొదటిపేజీ తరువాయి)**

అడ్డంగా దొరికారు. బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే, కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా ప్రమోషన్ ఇప్పిస్తా. కొడంగల్ ను అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉందని, సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 'వచ్చే రెండేళ్లలో కొడంగల్‌లోని 1.25 లక్షల ఎకరాలకు కృష్ణా నీళ్లిస్తాం. మద్దూరును మున్సిపాలిటీగా చేసే బాధ్యత నేను తీసుకుంటా. కొడంగల్‌లో ఆర్డీఓ కార్యాలయం, 100 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు, ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయించే బాధ్యత తీసుకుంటా. కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారు. కొడంగల్‌ను అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పైసలను నమ్ముకున్నారని, లీడర్లను కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజలను మాత్రం ఆయన కొనలేరని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత కేసీఆర్ అని, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ నే దాటిపోయా మని వివరించారు. '18 ఏళ్లు నిండిన ఆడబిడ్డల కోసం కొత్త కార్యక్రమాలు అమలు చేస్తాం. సౌభాగ్యలక్ష్మి కింద ఆడబిడ్డ ఖాతాలో రూ.3 వేలు వేస్తాం. గ్యాస్ సిలిండర్ పై పెంచిన రూ.800 భరించి రూ.400కే ఇస్తాం. తెల్లకార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల కేసీఆర్ బీమా అందిస్తాం.' అని కేటీఆర్ స్పష్టం చేశారు.కొడంగల్ రోడ్ షోలో పాల్గొనడానికి ముందు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బీఆర్ఎస్ నామినేషన్ ర్యాలీలో జరిగిన ప్రమాదంలో మంత్రి కేటీఆర్ కు ముప్పు తప్పింది. ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరై బీఆర్ఎస్ శ్రేణులతో ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లారు. ప్రచార రథంపై కేటీఆర్, ఎంపీ సురేష్ రెడ్డి, జీవన్ రెడ్డి ఇతర నేతలు వెళ్తుండగా, వాహన డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో రెయిలింగ్ విరిగింది. ఈ క్రమంలో దాన్ని ఆనుకుని ఉన్న నేతలు ఒక్కసారిగా తూలి కిందపడ్డారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే కేటీఆర్ ను పట్టుకున్నారు. అయితే, మంత్రి కేటీఆర్, ఎంపీ సురేష్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఆర్మూర్ పట్టణంలోని పాత ఆలూరు రోడ్డు వద్ద ఈ ఘటన జరిగింది. ఎవరికీ ఏం కాకపోవడంతో అంతా నామినేషన్ కేంద్రానికి వెళ్లారు. నామినేషన్ అనంతరం కేటీఆర్ కొడంగల్ రోడ్ షోలో పాల్గొన్నారు. భగవంతుని దయ వల్ల తనకు ప్రమాదం తప్పిందని, కార్యకర్తలెవరూ ఆందోళన చెందొద్దని ఆయన తెలిపారు. ప్రమాదం తర్వాత కేటీఆర్ సోదరి, ఎమ్మెల్సీ కవిత కేటీఆర్ కు ఫోన్ చేశారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 'టేక్ కేర్ రామన్న' అంటూ ట్వీట్ చేశారు.

# రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలే..



వర్గాలకు సార్వజనీన పథకాలు తీసుకొచ్చి అభివృద్ధికి గీటురాయిగా కేసీఆర్ పనిచేశారన్నారు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకుని తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలని ఆయన ప్రజలను కోరారు. సిరిసిల్ల ప్రజలు చైతన్యవంతమైన వారని, ఇక్కడి ప్రజల కోసం పనిచేసిన తనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్దే నా కులం, సంక్షేమమే నా మతమని.. సబ్బండ వర్గాలకు సార్వజనీన పథకాలు తీసుకొచ్చి అభివృద్ధికి గీటురాయిగా కేసీఆర్ పనిచేశారు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకుని తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలి. నారు రాజకీయంగా జన్మనిచ్చి, విదేశాల్లో గుర్తింపునిచ్చింది.. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలే. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గౌరవప్రదమైన మెజార్టీతో గెలిపిస్తారని భావిస్తున్నానని అన్నారు.

# ఘోర రోడ్డుప్రమాదం..

## తల్లి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు

మెదక్,నవంబర్9 : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ వద్ద గురువారం ఉదయం ఘోర రోడు ప్రమాదం జరిగింది. ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి స్కూటీపై వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి, ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# మంత్రి తలసాని నామినేషన్ దాఖలు

హైదరాబాద్,నవంబర్9: సనత్‌నగర్ నియోజవర్గం అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్‌లోని నార్త్ జోన్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఈ రోజు నామినేషన్ వేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కానున్నారని చెప్పారు. 24 గంటలు కరెంట్ కావచ్చు, రైతులుకు సాగు నీరు కావచ్చు అన్ని రకలుగా రైతులను ఆదుకున్నా మన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకున్నామని తెలిపారు. చరిత్రలో జరగనటువంటి అభివృద్ధి పనులు రాష్ట్రంలో జరిగాయన్నారు. హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చేసామని..అన్ని వర్గాల పండగలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# నామినేషన్లతో భారీగా ట్రాఫిక్

## కిలోమీటర్ ప్రయాణానికి గంటకు పైగా సమయం

హైదరాబాద్,నవంబర్9 : తెలంగాణలో (నవంబర్ 10) నామినేషన్ల పర్వం ముగియనుంది. నేడు మంచి రోజు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేసేందుకు భారీ ర్యాలీలతో బయలుదేరారు. సిటీలో నామినేషన్ల హడావుడితో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. దీంతో నగరవ్యాప్తంగా ఎక్కడికక్కడ రోడ్లపై వాహనాలు నిలిచిపోతున్న పరిస్థితి. ర్యాలీలు, రోడ్ షోలతో వాహనదారులు నరకాయతన అనుభవిస్తున్నారు. కిలోమీటర్ ప్రయాణానికి గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కూకట్‌పల్లి నుంచి ఎర్రగడ్డ వరకు ఫుల్ ట్రాఫిక్ జామ్ అయ్యింది. అలాగే జీడిమెట్ల నుంచి బాలనగర్ వరకు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ మార్గంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కేబీఆర్ పార్క్ నుంచి పంజాగుట్ట మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈరోజు మంచి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేస్తున్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత

## ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడి

రంగారెడ్డి,నవంబర్9 : జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య రాళ్ల వర్షం కురిసింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి నామినేషన్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. నామినేషన్ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకేసారి భారీ ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీగా వెళ్తున్న సమయంలో ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడికి దిగారు. ఈ క్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలను కాంగ్రెస్ నేతలపై, కాంగ్రెస్ పార్టీ జెండాలను బీఆర్ఎస్ నేతలపై విసురుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి.

# ప్రచారంలో సోషల్ మీడియాదే హల్‌చల్ !

సామాజిక మాధ్యామల ప్రచారం,ప్రాధాన్యం పెరిగిన తరవాత ఇప్పుడు ప్రతి పనికి దానిని బాగా వాడుతున్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో దీని ప్రాధాన్యం ఇక చెప్పక్కరలేదు. గ్రామస్థాయిలోనే సమాచారం నేరుగా ప్రజలకు క్షణాల్లో చేరిపోతోంది. ఈ క్రమంలో ఈ మధ్య ఆక్సిజన్, ఓటు అంటూ తెగ ప్రచారం సాగుతోంది. ప్రాణికి ఆక్సిజన్ ఎంత అవసరమో..ప్రజాస్వామ్యం బతకాలంటే 0 2 అంతే అవసరమంటూ ఫార్వర్డులు విపరీతంగా వస్తున్నాయి. ప్రతి ప్రాణి జీవించాలన్నా.... ఊపిరితో మనుగడ సాగించాలన్నా ప్రాణవాయువు ముఖ్యం. అది లేకుంటే జీవుల మనుగడే లేదు. ఏ జీవి కూడా బతికే అవకాశం లేదు. జీవుల మనుగడకు మూలమైన ప్రాణవాయువు ఆక్సిజన్. దీన్ని రసాయన శాస్త్రంలో ఆంగ్ల అక్షరంలో 02 (ఓటు) అని అంటారు. అంటే ఓటూ అనేది జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్ మూలకం. అదే విధంగా ప్రజాస్వామ్యం మనుగడకు కూడా 'ఓటు' ఎంతో ప్రధానం. అర్హత గల ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించిననాడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. మనగలుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వాలు ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ఓటర్లంతా పూర్తిగా తమ హక్కు వినియోగించుకోవడం లేదు. ఓటుహక్కు ఉన్న వారంతా ఓటేయకపోతే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుంది. అందుకే జీవులు బతకాలన్నా...ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలన్నా ఓటు అవసరమే..అన్న సందేశంతో సోషల్ మీడియాలో ప్రచారం తెగ హల్‌చల్ చేస్తోంది. ఇలా సోషల్ మీడియాకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించినందునే..రాజకీయ నేతలంతా తమ ప్రచారానికి ఇప్పుడు సోషల్ మీడియాను అతిగా వాడుకుంటున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే బహిరంగ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం. ఆ తర్వాత ప్రచార రథాలు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజలను ఆకట్టుకునేవారు. అభ్యర్థులు వీధి వీధి తిరిగి ప్రజలను కలిసి తాము చేసిన అభివృద్ధిని వివరించేవారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో ట్రెండ్ మారింది. వాయు వేగంతో సమాచారాన్ని ప్రజలకు చేరవేసేలా సోషల్ మీడియాను ప్రచార సాధనంగా మలుచుకుంటున్నారు. డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని అన్ని పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారపార్టీ ప్రయత్నిస్తుంటే, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు ఎండగడుతున్నాయి. ప్రస్తుత శాసనసభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అభ్యర్థుల నామినేషన్ల పక్రియ త్వరలో ముగియనుండటంతో అభ్యర్థుల విజయం కోసం ఆయా పార్టీల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మార్మోగిస్తున్నారు. అభ్యర్థులు సైతం ప్రచార సమయం సరిపోక సామాజిక మాధ్యమాలపై ఆధారపడుతున్నారు. ఇందుకు ప్రత్యేకంగా సాంకేతిక నిపుణులను నియమిం చుకున్నారు. ఆయా పార్టీల కార్యాలయాల్లో కూర్చొని కొత్త తరహా ప్రచారం చేస్తున్నారు. వెంట వెళ్తూ ఎప్పటికప్పుడు అభ్యర్థుల ప్రచారాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నారు. ఎప్పటి కప్పుడు చిత్రాలు, తాజా అంశాలను సామాజిక మాధ్యమాల్లో పొందుపరుస్తు న్నారు. దీంతో నిత్యం సెల్ ఫోన్లల్లో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంటోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ తమతమ ప్రచారాలను విస్తృతం చేసేందుకు సోషల్ మీడియా ప్రచారకర్తలను నియమించుకు న్నారు. వారికున్న సాంకేతికత ప్రతిభను బట్టి రూ.10 వేల నుంచి రూ. లక్ష దాకా చెల్లిస్తున్నారు. ఇక అభ్యర్థులు ప్రచారానికి వెళ్లినప్పుడు ఒక రిద్దరు సోషల్‌మీడియా బాధ్యుల ను కూడా వెంటబెట్టుకుని వెళ్తున్నారు. ఓపక్క అభ్యర్థి తమ ప్రచారంలో భాగంగా మాట్లాడుతుండగానే తక్షణమే ఆయా అంశాలను పొందుపర్చి అభ్యర్థుల చిత్రాలు, వీడియోలతో వివిధ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడ్తున్నారు. గతంలో ఓ సామాజిక మాధ్యమం గ్రూప్‌లో సభ్యుల పరిమితి కేవలం 250 మాత్రమే ఉండేది. ప్రస్తుతం 1200 సభ్యులను గ్రూప్‌లో చేర్చుకునే వెసులుబాటు ఉంది. ఒకేసారి 1200 మంది చూస్తారని ఆ సామాజిక మాధ్యమాన్ని విస్తృతంగా వినియోగించు కుంటున్నారు. ఇక పార్టీ కార్యాలయాలలో ఏర్పాటుచేసుకున్న సాంకేతిక సహాయకులు ప్రత్యేకంగా ఫోన్లు చేసి మేనిఫెస్టోను వివరిస్తున్నారు. మీకేమైనా సమస్యలుంటే తెలపాలని ప్రచార కర్తలు కోరుతున్నారు. ప్రత్యేకంగా ఓటరు కార్డుకూడా వాట్సప్‌లో పంపిస్తా మని చెబుతు న్నారు. చేరికలు జరిగితే బిగ్ బ్రేకింగ్ న్యూస్ అంటూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సొంత పార్టీల హామీలు, ప్రత్యర్థుల ఆరోపణలు తిప్పికొడుతూ, వందలాది పోస్టులు పెడుతున్నారు. మొత్తం గా ఇప్పుడు సామాజిక మాధ్యమం ప్రధాన ప్రచార మాధ్యమంగా మారింది. ఒకప్పు డు పరిస్థితికి ఇప్పటి స్థితికి మార్పు ఎంతో ఉంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. ఇంట్లో డిజిటల్ టివి ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో ఎవరు మంచి..ఎవరు చెడు ఏది నిజం.. ఏది అబద్ధం అన్నది తేల్చుకోవడం ముఖ్యం. ఏదెలా ఉన్నా ఓటేయడం మరీ ముఖ్యం. అభ్యర్థుల ప్రచారం ఎలా ఉన్నా ప్రజలు ఆలోచించి, తెలివిగా ఓటేయాలి. లేకుంటే ఐదేళ్లపాటు మోసపోక తప్పదని గుర్తించాలి. ఎవరో ఏదో చెప్పారని వింటే గోసపడతాం. అందుకే ముందుగా ఓటేసి ప్రజాస్వామ్యాన్ని బతికించాలి.

# "ఎన్నికల సంస్కర్త శేషన్"

## నవంబర్ 10... టి. ఎన్.శేషన్ వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

నాయకులకు, స్వార్థ అధికారులకు సింహ స్వప్నంగా నిలిచారు దివంగత భారత ఎన్నికల చీఫ్ కమిష న్ శేషన్. భారత ఎన్నికల వ్యవస్థలో భారీ సంస్కరణలు తీసుకొచ్చిన కొన్ని అసాధారణ నిర్ణయాలు భారత ఎన్నికల వ్యవస్థనే మార్చేసి ఎన్నికల కమిషన్ కు ఉన్న అధికారాలు ఏమిటో సామాన్య ప్రజలకు సైతం కనువిప్పు కలిగించిన సంస్కర్త ఆయన. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఎన్నికలకు క్రమం, న్యాయం, సమగ్రతను తీసుకు రావడానికి ఆయన చేసిన కఠిన చర్యలకు గుర్తింపుగా 1996 లో ప్రతిష్టాత్మక రామోన్ మాగ్సేసే అవార్డు పొందారాయన. భారత దేశ ఎన్నికలలో బూత్ , ప్రభుత్వ యంత్రాల దుర్వినియోగానికి రిగ్గింగ్ పర్యాయ పదంగా ఉన్న సమయంలో టిఎన్ శేషన్ భారత ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించారు. 1990 నుండి 1996 వరకు దేశంలోని 10 వ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉన్న కాలంలో దేశ ఎన్నికల వ్యవస్థపై తన అధికారాన్ని ముద్రించ గలిగారు. తిరునెల్లాయ్ నారాయణ అయ్యర్ శేషన్ కేరళలోని పాలక్కాడ్ జిల్లా తిరునెల్లైలో డిసెంబర్ 15, 1932 న జన్మించాడు.ఆయన పాఠశాల విద్యను బాసెల్ ఎవాంజెలికల్ మిషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ నుండి, పాలక్కాడ్ లోని ప్రభుత్వ విక్టోరియా కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు.

అతను మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ సాధించాడు. ఐఎఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినప్పుడు మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో 3 సంవత్సరాలు ప్రదర్శన కారుడిగా పనిచేశాడు. శేషన్ మొట్టమొదటి పోస్టింగ్ తమిళనాడులోని మదురై జిల్లాలోని దిండిగల్ లో సబ్ కలెక్టర్ గా. ఈ ప్రారంభ పోస్ట్‌లోనే, రాజకీయ నాయకుడి జోక్యం ఉన్నప్పటికీ చట్టాన్ని అమలు చేయడం ద్వారా శేషన్ మొదట తన ధృఢ సంకల్ప పాత్రను చూపించాడు. 1958 లో, శేషన్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి సచివాలయంలో డిప్యూటీ సెక్రటరీగా మద్రాస్‌కు తరలించబడి, 4 సంవత్సరాలు పదవి నిర్వహించాడు. తరువాత, శేషన్ డిసెంబర్ 1964 లో తమిళనాడు లోని మదురై జిల్లా కలెక్టర్‌గా చేరాడు. తర్వాత కాలక్రమంలో ప్రధాన మంత్రి కార్యాలయంలో అటామిక్ ఎనర్జీ విభాగంలో 1969 లో భారత ప్రభుత్వ సీనియర్ పదవులలో మొదటి స్థానానికి శేషన్ నియమితుడయ్యాడు.

అక్కడ అటామిక్ ఎనర్జీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. 1972 - 1976 మధ్య పనిచేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని అంతరిక్ష విభాగంలో జాయింట్ సెక్రటరీ పదవికి 1976 లో బదిలీ అయినప్పుడు ప్రజలను, డబ్బును, వనరులను నిర్వహించడంలో తనదైన శైలి ప్రదర్శించాడు. తర్వాత శేషన్ తమిళనాడుకు తిరిగి వచ్చి, రాష్ట్ర పరిశ్రమల మరియు వ్యవసాయ కార్యదర్శిగా పనిచేశాడు. తమిళనాడు ముఖ్యమంత్రితో " గొడవ" తరువాత (శేషన్ స్వయంగా గుర్తుచేసుకున్నట్లు), రాజీనామా చేసి, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ సభ్యునిగా ఢిల్లీకి తిరిగి నియమించ బడ్డాడు, ప్రధాని రాజీవ్ గాంధీ ఆహ్వానం అయ్యాడు. అలా కొనసాగడంతో పాటు, 1988 తరువాత రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా 1989 వరకు తాను నిర్వహించిన అంతర్గత భద్రతా కార్యదర్శిగా శేషన్‌ను రాజీవ్ నియమించు కున్నాడు. పది నెలల తరువాత, ప్రధాని గాంధీ తనపై ఉంచిన నమ్మకానికి రుజువుగా శేషన్ కేబినెట్ కార్యదర్శిగా ఎంపికయ్యాడు. కొద్దికాలానికే, అప్పటి ప్రధాని చంద్ర శేఖర్‌కు న్యాయ మంత్రిగా ఉన్న మిత్రుడు సుబ్రమణ్యం స్వామి చొరవతో, శేషన్‌కు ముఖ్య ఎన్నికల కమిషనర్ పదవిని ఇచ్చాడు. శేషన్ మొదట ఈ ప్రతిపాదనను తిరస్కరించి, రాజీవ్ గాంధీని సంప్రదించి, అంగీకరించాలని నిర్ణయించుకుని, 1990 డిసెంబరులో పదవిని చేపట్టాడు. శేషన్ ఎన్నో ఎన్నికల దుర్వినియోగాలను గుర్తించాడు. సరికాని



ఎన్నికల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో తప్పిదాలు, బలవంతపు ఎన్నికలు, ప్రచారం చేయడానికి చట్టపరమైన పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయడం, పోలింగ్ బూత్‌లను లాక్కోవడానికి గూండాలను ఉపయోగించడం, అధికారాన్ని సాధారణంగా దుర్వినియోగం చేయడం వంటివి ఉన్నట్లు కనుగొన్నాడు. వెంటనే

రాజకీయ ఒత్తిళ్లను ధిక్కరించి ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టాడు, తన రాజ్యాంగ అధికారాన్ని ప్రశ్నించమని ప్రభుత్వాన్ని సవాలు చేసే స్థాయికి కూడా వెళ్ళాడు. శేషన్ సంస్కరణలు ముఖంగా...

ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి, సమగ్రతను కల్పించడం, ఓటర్లకు స్వేచ్ఛ అధికారం ఇవ్వడం, ఎన్నికల విధానాలను సంస్కరించడం, ఎన్నికల చట్టాలను మార్చడం. దేశంలో జాతీయ ఎన్నికలను అమలు చేసే అద్భుతమైన పనిలో, సిబ్బంది, ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు విధులను తేలికగా తీసుకున్నారని శేషన్ గమనించాడు. 1992 లో కఠిన నిర్ణయాలు ప్రారంభించాడు.

1993 లో తమిళనాడులో జరిగిన ఎన్నికలపై బ్యూరోక్రసీతో శేషాన్ కు గొడవలు తలెత్తాయి. తమిళ నాడులో భద్రతా దళాలను మోహరించాలని శేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాడు. వాటిని పూర్తిగా ఉపయోగించు కోవాలని రాష్ట్రాన్ని ఆదేశించాడు. ఈ ఉత్తర్వు ద్వారా శేషన్ దేశ హోంమంత్రితో విభేదించాడు. శేషన్ ఆదేశాన్ని అమలు చేయడానికి నిరాకరించి జరగవని శేషన్ నిర్ణయించారు. మళ్ళీ, ఈ సమస్యను సుప్రీం కోర్టుకు పంపారు. తన అభిప్రాయాన్ని చెప్పిన తరువాత, ఈ వ్యూహాత్మక ఉపసంహరణ అతనికి ఓటర్ల దృష్టిలో ఘనతను సంపాదించింది. శేషన్ అధికారాలను తగ్గించడానికి, అక్టోబర్ 1993 లో, పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్‌తో అధికారాన్ని పంచుకోవడానికి ఇద్దరు అదనపు కమిషనర్లను చేర్చింది. ఎంఎస్ గిల్ మరియు జివిసి క్రిష్ణ మూర్తి, ఇద్దరూ ఘనులే. సుప్రీంకోర్టులో కొత్త నియామకాలను సవాలు చేస్తూ శేషన్ తిరిగి పోరాడాడు. ప్రత్యేకంగా ఎన్నికల కమిషన్ పనులపై చీఫ్ కమిషనర్‌కు పూర్తి నియంత్రణ ఇస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఓటర్ల హక్కుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంలో శేష న్ సఫల మైనాడు. చట్టబద్ధమైన ఓటర్లందరికీ ఫోటో ఐడెంటిఫికేషన్ కార్డులను జారీ చేయాలని 1992 లో శేషన్ ప్రభుత్వానికి పిలుపు నిచ్చారు. ఈ చర్య అనవసరమని, ఖరీదైనదని రాజకీయ నాయకులు తీవ్రంగా నిరసించారు. ప్రభుత్వం చర్యల కోసం 18 నెలలు వేచి ఉన్న తరువాత, ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే, జనవరి 1, 1995 తరువాత ఎన్నికలు జరగవని శేషన్ ప్రకటించారు. శేషన్ పట్టు బట్టడంతో, ప్రభుత్వం ఐడి కార్డులు ఇవ్వడం ప్రారంభించింది.

ఎన్నికల ప్రక్రియలో చట్టం అమలులో కఠినమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేశాడు. అర్హత కలిగిన ఓటర్లందరికీ ఓటరు ఐడిల జారీ, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుపై పరిమితి, ప్రగతిశీల, స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్... ఎన్నికలను నిర్వహించే రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల అధికారులను వినియోగించాడు. ఓటర్లకు లంచం ఇవ్వడం లేదా బెదిరించడం, ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, ప్రచారం కోసం అధికారిక యంత్రాల ఉపయోగం, ఓటర్ల కుల లేదా మత భావాలకు విజ్ఞప్తి, ప్రార్థనా స్థలాలను ప్రచారానికి ఉపయోగించడం, ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్లు, అధిక వాల్యూమ్ స్పీకర్లు ఉపయోగించడం, తదితరాలను నియంత్రించే కఠిన చర్యలు గైకొన్నాడు. 1997 లో భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసి కేఆర్ నారాయణన్ చేతిలో ఓడిపోయాడు. 10 నవంబర్ 2019న (వయసు 86) చెన్నైలో మరణించాడు.

# దేశమంతా గులాబీ హవా నడుస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

ఈ జోష్ షకీల్ విజయం ఖాయమని చెబుతోందని అన్నారు. కరెంట్, దరణి వద్దన్నోళ్లను కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. బిఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారా కాంగ్రెస్, బిజెపిలకు బుద్ది చెప్పాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్టీకి ఈ ఎన్నికల్లో రైతన్నలు మద్దుతు ఇవ్వకూడదు. రైతన్నలకు రైతుబంధు మాత్రమే ఆపలా?? ఎన్నికల కోడ్ చెప్పి సంక్షేమ పథకాలను ఆపేందుకు రాహుల్‌గాంధీ కుయుక్తులు పన్నుతున్నారు. నాలుగు ఓట్ల కోసం ప్రజల కడుపు కొట్టె నీచమైన దుర్మార్గానికి కాంగ్రెస్ తెరలేపింది. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ సుస్థిరత సాధించింది .. రాజకీయ సుస్థిరత లోపిస్తే మన అవకాశాలు ఎత్తుకుపోయే ప్రమాదం ఉంది. బెంగుళూర్‌ని ఐటీలో క్రాస్ చేశాం .. ఐటీ హబ్‌లు వచ్చాయి .. ఇండస్ట్రియల్ జోన్స్ కూడా వస్తాయి. తెలంగాణను కేసీఆర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చూస్తే ఆ పార్టీ నేతల్లో అభద్రతా భావం కనిప్పిస్తుంది. ఆఫీసర్లను మార్చాలని, రైతుబంధు, దళిత బంధు ఆపాలని కాంగ్రెస్ అంటుంది. ఆలా అయితే కాంగ్రెస్ వాళ్ల ఇళ్లకు కరెంట్ ఆపాలి. తెలంగాణ వచ్చిన తర్వాతనే కరెంట్ వచ్చింది కదా. బీజేపీ లాగా పేర్లు మార్చి కేసీఆర్ ప్రభుత్వం పథకాలు పెట్టడం లేదు. యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్ అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇచ్చింది. కాని దానిని ఆచరణలో పెట్టలేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం లేదు. 2010లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీలను చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసింది. అరవింద్‌ను కోరుట్లలో ఓడిస్తాం. రేవంత్‌రెడ్డి కామారెడ్డికి వచ్చిన, ఈటల గజ్వేల్‌లో పోటీ చేసిన మా పార్టీకి వచ్చిన నష్టం లేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం


' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ఫలించిన మంత్రాంగం

పూర్వం సువర్ణభూమి అనే రాజ్యాన్ని సుందరకేతుడు అనే రాజు పాలించేవాడు మంత్రి బుద్ధివర్మ మంత్రాంగంతో ఎటువంటి సమస్యనైనా రాజు సులువుగా పరిష్కరించేవాడు.సువర్ణ భూమికి పొరుగునే ఉన్న పల్లవనాడును ఫణికేతుడు పాలించే వాడు. విస్తీర్ణపరం గా, సైనిక పరంగా పల్లవనాడు పెద్దరాజ్యం. ఫణికేతుడు రెండు మూడుసార్లు సువర్ణ భూమిపై దండయాత్ర చేశాడు కానీ యుద్ధ భూమి లో ఎప్పటికప్పుడు సరికొత్త వ్యూహాలను రచించి బుద్ధి వర్మ తన బుద్ధిబలంతో పల్లవనాడు పై విజయాన్ని సాధించాడు.సువర్ణ భూమిని జయించాలనే తన చిరకాల స్వప్నం బుద్ధి వర్మ ఆ రాజ్యంలో ఉన్నంతకాలం నెరవేరదని తెలుసుకున్న ఫణికేతుడు ఆ దిశగా తన ప్రయత్నాలను ముమ్మరం చేయ సాగాడు. పల్లవనాడులో రాజు నేతృత్వంలో ప్రత్యేక గూఢచార దళం ఏర్పాటయింది. వారిని జట్టు జట్లుగా విభజించి సుందర భూమికి పంపించి అక్కడ చీమ చిటుక్కుమన్న ఆ సమాచారం తనకు తెలిసేలా ఫణికేతుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకున్నాడు.ఓ రోజు సుందరకేతుడి కొలువులో సభను ముగించుకొని తన మందిరానికి వస్తున్న బుద్ధివర్మకు ఎవరో పిలిచినట్లుగా అనిపించి వెనక్కి తిరిగి చూసాడు. మంత్రికి నమస్కరించిన ఓ ఆగంతకుడు తాను గాంధార దేశం నుండి వచ్చానని సహజ అందాలతో విలసిల్లుతున్న సుందర భూమి బహు సుందరంగా ఉందని విన్నానని నేడు ప్రత్యక్షంగా చూస్తున్నానని తమ రాజ్యంలో పండించిన మామూలు వడ్ల గింజల కన్నా రెండింతల పరిమాణంలో ఉన్న వడ్ల గింజలను జేబు రుమాలు నుండి తీసియిచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

కొన్ని రోజులు గడిచాయి వేసవికాలం వచ్చింది సుందర భూమిలో ఆ ఏడాది ఎన్నడు లేని విధంగా ఎండలు కాయసాగాయి. సుందరకేతుడు యాత్రికుల కోసం పౌరుల కోసం అంబలి కేంద్రాలను మజ్జిగ పంపిణీని ఉచితంగా అందేలా భారీ ఏర్పాట్లు చేశాడు. రాచవీధుల్లో చలువ పందిళ్లను ఏర్పాటు చేయించాడు. కొన్ని మాసాలు గడిచాయి.



వర్షాకాలం వచ్చింది ఓ రోజు జోరుగా వర్షం పడుతుంది. అత్యవసరంగా రాజు పిలుపందుకొని రాజు ఏకాంత మందిరం వైపు బుద్ధి వర్మ గుర్రపు బండి మీద వెళ్తున్నాడు. అదే సమయంలో రాచవీధిలో ఇద్దరు సైనికులు పోట్లాటకు దిగారు. ఆ పోరును చూసి పౌరులంతా అక్కడ గుమి గూడారు. గొడవ పడుతున్నది సైనికులు కావడంతో వారి మధ్యకు వెళ్లి విడిపించే సాహసం ఎవ్వరూ చేయలేదు. ఆ దారి వెంటే వెళ్తున్న మంత్రి గుర్రపు బండిని దిగి రంగురంగుల దుస్తులు వేసుకొని ఠీవీగా తలపాగా పెట్టుకున్న వ్య క్తిని తన దగ్గరికి పిలిచి ఏం జరిగిందని విచారించాడు. అతను మంత్రి చెవిలో మెల్లిగా ఏదో విషయం చెప్పి వెళ్లిపోయాడు.నీతి నిజాయితీలకు నెలవైన సుందర భూమిలో లంచంలో వాటా కోసం కొట్టుకోవడమా? అని బాధపడుతూ బుద్ధి వర్మ ఆ సైనికులను విడిపి ంచి, అక్కడికి వచ్చిన దళపతికి వారిని అప్ప గించి రాజు గారి అంతపురానికి వెళ్ళాడు.

వారం రోజులు గడిచాయి. ఓ రోజు బుద్ధి వర్మ తన దైనందిన కార్యక్రమాలను పూర్తిచేసు కుని రాజు కొలువుకి వెళ్లడానికి పల్లకీ కోసం ఎదురు చూస్తున్నాడు. అంతలో ఓ విదేశీ వర్తకుడు మంత్రిని పలకరించి తాను వర్తకు డినని, కాంభోజ రాజ్యం నుంచి వచ్చానని విలువెట్కన రత్నహారాలను చూయించి, వాటి లోంచి ఒక హారాన్ని మంత్రికి బహు మతిగా అందించి వెళ్ళిపోయాడు. కొన్నాళ్లు గడిచాయి. మంత్రి బుద్ధివర్మ రాజు కొలువుకి వెళ్ళి ఉచితాసనంపై కూర్చుంటున్న సమయం లో, రాజాజ్ఞను అందుకున్న ఆంతరంగిక దళం మెరుపు వేగంతో బుద్ధి వర్మను బంధిం చారు. అకస్మాత్తుగా జరిగిన సంఘటనకు మంత్రి తోపాటు సభికులందరూ నిశ్చేష్టులయ్యారు.

సాక్షాత్తు రాజుగారి మాటే శాసనం కాబట్టి ఎవరూ మాట్లాడే సాహసం చేయలేకపోయారు. కాసేపటి వరకు సభలో నిశ్శబ్దం రాజ్యమేలింది. సుందరసేనుడు సభికులను ఉద్దేశించి మాట్లాడసాగాడు సభి కు ల్లారా! ఈ బుద్ధివర్మ దేశద్రోహి మన శత్రు రాజెట్కన ఫణికేతుడితో చేతులు కల్పి, మన రహస్యాలను ఎప్పటికప్పుడు అతనికి చేరవేస్తున్నాడు. నేను నియమించిన ప్రత్యేక దళం వివిధ సందర్భాల్లో బంధించిన ముగ్గురు విదేశీ గూఢచారులను రాజు సభలో ప్రవేశపెట్టాడు. సభికుల్లో ఒక్కసారిగా అలజడి బయలుదేరింది. ఎంతో మంచివాడ నుకున్న మంత్రి యిలా చేశాడనే నిజాన్ని వారు నమ్మలే కపోయారు. వారిని రాజు బహిరంగంగా ఉరితీయించాడు. మంత్రిని రాజ్యం నుంచి బహిష్కరించాడు. ఓరోజు ఫణికేతుడు సువర్ణ భూమిని నలుదిక్కుల చుట్టు ముట్టాడు మంత్రి బుద్ధి వర్మ లేని లోటు సుందరకేతుడికి అర్థం అయ్యేలోగా, రాజ్యం శత్రువుల పాలయింది. సుందరకేతుడు బంధీగా చిక్కాడు. సంవత్సర కాలం పాటు ఫణికేతుడు అతని మంత్రి కుమారుడైన విష బీజుడు వేసిన మంత్రాంగం ఎట్టకేలకు ఫలించింది. యిది జరిగిన కొన్నాళ్లకు ఫణికేతుడు విష బీజున్ని తన రాజ్యానికి ప్రధాన సలహాదా రుడి గా నియమించి రాజ్యపాలన చేయసాగాడు.

డాక్టర్. తూర్పింటి.నరేశ్ కుమార్
8184867240.

# రాష్ట్రవ్యాప్తంగా జోరుగా నామినేషన్లు

- రాష్ట్రవ్యాప్తంగా జోరుగా నామినేషన్లు
- ర్యాలీ మధ్య అభ్యర్థుల నామినేషన్లు దాఖలు
- పలుచోట్ల నామినేషన్లు దాఖలు చేసిన ప్రముఖులు
- నామినేషన్ దాఖలు చేసిన మంత్రి హరీశ్ రావు
- సిద్దిపేట వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు
- నామినేషన్ పత్రాలను సమర్పించిన కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్9 :** రాష్ట్రంలో ఎన్నికలకు నామినేషన్ల రేపటితో గడువు ముగియనుండటంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేస్తున్నారు.మంచిరోజు కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్వర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సీఎల్పీ నేత భట్టితో పాటు వివిధ పార్టీల అభ్యర్థుల భారీ ఎత్తున నామినేషన్లు సమర్పించారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఈ నెల 3న నోటిఫికేషన్ వెలువడగా.. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. వారం రోజులుగా అంతంత మాత్రంగా నామినేషన్లు దాఖలు కాగా.. రేపటితో గడువు ముగియనుండటం, ఇవాళ ఏకాదశిని పురస్కరించుకుని రాజకీయ పార్టీల అభ్యర్థులు చాలా వరకు నామపత్రాలు సమర్పించారు. సిరిసిల్ల అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ నామినేషన్ దాఖలుచేశారు. సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్.. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జబ్బార్ కాంప్లెక్స్ నుంచి జీహెచ్‌ఎంసీ కార్యాలయం వరకు వందలాది మందితో కలిసి తలసాని ర్యాలీ నిర్వహించారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి.. జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావు నామినేష్ వేశారు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలో నామినేషన్ వేశారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నామినేషన్ వేశారు. పట్టణంలోని శాస్త్రి నగర్‌లో గల తన నివాసం నుంచి భారీగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరిన ఇంద్రకరణ్.. ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామపత్రాలు సమర్పించారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో దుబ్బాక కత్తిపోటుకు గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రి నుంచి అంబులెన్స్‌లో దుబ్బాకకు వచ్చిన ఆయన.. వీల్‌ఛైర్‌పై వెళ్లి నామపత్రాలు అందజేశారు. మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం జిల్లా మధిరలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ వేస్తున్నారు. అంతకుముందు వైరాలోని దేవాలయంలో కుటుంబసభ్యులతో కలిసి భట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి, ఉత్తమ్ పద్మా వతిరెడ్డి, హుజుర్‌నగర్ ఆర్వో కార్యాలయంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేశారు. నామినేషన్ దాఖలు చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి నిడమనూరులో నామినేషన్ వేశారు.

prajamantalau daily pages (09-11)_times of varha main (13-2).qxd 11/10/2023 5:51 AM Page 4



## చిందు హక్కుల పోరాట సమితి మద్దతు డా. సంజయ్ కే



**జగిత్యాల నవంబర్ 09 (ప్రజామంటలు):** తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి తమ సంపూర్ణ మద్దతును బీఆర్ ఎస్ జగిత్యాల అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కు ప్రకటించారు. గురువారం డా. సంజయ్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం మధు తమ మద్దతును ప్రకటించారు. ఇదే విషయమై మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల నియోజకవర్గములోని చిందు కులస్తులందరు బీఆర్ఎస్ కు తమ మద్దతును అందించాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అద్యక్షులు గడ్డం అంజయ్య, మండల కోశాధికారి గడ్డం శంకర్, మండల ఉపాధ్యక్షులు వైకుంఠం, సాంస్కృతిక శాఖ అద్యక్షులు గడ్డం విష్ణు, అంజయ్య, నరేష్ తోపాటు పలువురు ఉన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావు



**కథలాపూర్ నవంబర్ 09 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కథలా పూర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు జడ్పీటీసీ మ్యాకల రవి నాగం భూమయ్య తో కలసి నామినేషన్ దాఖలు చేశారు.అదేవిధంగా పెద్ద ఎత్తున మండలాల్లో, గ్రామాలలో నుంచి బిఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ చేస్తూ వేములవాడ చేరారు. చెల్మెడ కు మద్దతుగా నామినేషన్ వేయించడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు నామిషన్ వేసిన తర్వాత చెలిమెడ లక్ష్మినరసింహ కు ర్యాలీలో ప్రచారాలు చేస్తూ వేములవాడలో గులాబీ వెలుగులు నింపాయి.



యూపిఎస్ సి సివిల్స్ లో 132వ ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్) కి ఎంపికై ప్రస్తుతం శిక్షణలో ఉన్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతి రెడ్డి గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని మర్యాదపూర్వకముగా కలువగా జగిత్యాల ఎస్పీ శివమారుతి రెడ్డి ని, వారి తండ్రి అంజి రెడ్డి ని శాలుతో సన్మానించి అభినందించారు.

# అట్టహాసంగా మంత్రి తలసాని నామినేషన్




**సనత్ నగర్ నవంబర్ 09 (ప్రజామంటలు):** రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస యాదవ్ గురువారం తన ఎన్నికల నామినేషన్ ను అధికారులకు సమర్పించారు. ఉదయం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో తల్లి లలితా బాయి ఆశీర్వాదం తీసుకొన్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ బన్సీలాల్ పేట లోని జబ్బర్ కాంప్లెక్స్ చేరుకొని, అక్కడి నుంచి సనత్ నగర్ నియోజకవర్గంలోని నలుమూలాల నుంచి వచ్చిన వేలాది మంది పార్టీ కార్యకర్తలతో ఊరేగింపుగా సికింద్రాబాద్ నార్త్ జోన్ జోనల్ కమిషనర్ కార్యాలయం వరకు కొనసాగింది. జబ్బర్ కాంప్లెక్స్, సిటీ లైట్ హొటల్, బాటా, ప్యాట్నీ, హరిహర కళాభవన్, మీదుగా ఈ ఊరేగింపు కొనసాగింది. దారిపొడుగునా వేలాది మంది కార్యకర్తలు తలసాని డీజే ఎన్నికల పాటలతో హుషారుగా నృత్యాలు చేశారు. క్రేన్ సాయంతో భారీ గజమాల ను తలసానికి వేశారు. మహిళలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొనడటం విశేషం. కనివినీ ఎరగని రీతిలో తలసాని నామినేషన్ ర్యాలీ కొనసాగడం పట్ల కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చింది.



### పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీల మద్దతు:

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నామినేషన్ ఊరేగింపులో భారీ సంఖ్యలో ముస్లిం మైనార్టీలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ మద్దతు పలికారు. తమ సంపూర్ణ మద్దతు తలసానికే అని వారు పేర్కొన్నారు. తమకు ఎల్లవేళలా అండగా ఉంటూ, తమ సమస్యలను పరిష్కరించే తలసాని కి తమ ఓటు అని పేర్కొన్నారు. బన్సీలాల్ పేట డివిజన్ ఎంసీహెచ్ క్వార్టర్ బస్తీలోని ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో జబ్బర్ కాంప్లెక్స్ వద్దకు చేరుకొని ఊరేగింపులో పాల్గొని తలసాని కి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ అబ్బాస్, ముక్రం, షేక్ సాదిక్, షేక్ హజార్, షేక్ ఉస్మాన్, షేక్ సిరాజ్, మహ్మద్ ముజీబ్, మహ్మద్ జుబేర్, షేక్ మోసిన్ లు పాల్గొన్నారు. రాబోవు ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాసయాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ, పలువురు మైనార్టీ నాయకులు మస్జీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తలసాని చేతికి ఇమామీ జామిన్ (రక్ష దస్తీ) కట్టారు.



స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కరుణాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సిక వసంత, గ్రామ టిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు రవి, యూత్ టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కమలేష్, 30 మంది టిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పాల్గొన్న జిల్లా నాయకులు మండల నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్. ఘన స్వాగతం పలికిన దామెర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు.

# కరపత్రాల ఆవిష్కరణలో మాదిగ మహారాజులు

### హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వైపు - ప్రపంచ దేశాల చూపు



**సైదాపూర్ నవంబర్ 08 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఈరోజు ఎమ్మార్పీ ఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబోయే నవంబర్ 11న మాదిగ మరియు ఉప కులాల విశ్వరూప కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక నాయకుడు రుద్రారపు రవితేజ మాదిగ పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచందర్ మాదిగ పాల్గొని మాట్లా డుతూ.. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబోయే విశ్వ రూపం మహాసభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలు పునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చే హామీ కొరకు మాదిగలంతా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. బొమ్మకల్ గ్రామ ప్రజలకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విశ్వరూప మహాసభకి స్వచ్ఛందంగా గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొంటామని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో రుద్రారపు సంజీవ్, రుద్రారపు సత్యనారాయణ, కొంకట కుమార్, కులపెద్దలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



**సైదాపూర్ నవంబర్ 08 (ప్రజామంటలు):** షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించి అధిక జనాభా కలిగిన మాదిగ మరియు ఉపకులాల జనాభాకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 11 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాలను సైదాపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ గత 30 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉందని కావున రానున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు సైదాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో మాదిగలు మరియు ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ రుద్రారపు రామచంద్రం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎల బోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్ , రుద్రారపు రవితేజ , మోరే సతీష్, మిట్టపల్లి కృష్ణయ్య, అంబాల సంపత్, గాదేపాక కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ఎల్కతుర్తి మండల సిపిఐ, సిపిఎం మహిళా నాయకులు



**ఎల్కతుర్తి నవంబర్ 09 (ప్రజామంటలు):** ఎల్కతుర్త మండలం లోని సిపిఐ పార్టీలో నీ మహిళలు సిపిఎం పార్టీ లోని మహిళలు ఈరోజు ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరి అందరికీ బిఆర్ఎస్ కండువా కప్పి ఎమ్మెల్యే ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా ఎప్పుడైనా బీద వాడి కష్టాలు కన్నీళ్లు తుడిచేది బీఆర్ఎస్ పార్టీ అని ఎంతో ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఏ నాయకులు చేయలేని పని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే చేసిందని ఇప్పుడు కూడా బిఆర్ ఎస్ పార్టీని గెలిపిస్తేనే పేదవాడి కష్టాలు తొలుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణలో ఉంటుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో మహిళల లోకిని స్వరూప ఆధ్వర్యంలో 15 మంది మహిళలు చేరారు.

## బిఆర్ఎస్ పార్టీ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు మద్దతు ప్రకటించిన ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా. ఎల్చాల దత్తాత్రేయ



**హైదరాబాద్ నవంబర్ 09 (ప్రజామంటలు):** అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు ఓయూ జేఏసి పూర్తి మద్దతు ను ప్రకటిస్తున్నట్టు ఓయూ జెఏసి అధ్యక్షుడు డా.ఎల్చల దత్తాత్రేయ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదిక గా నిర్వహించిన పత్రికా సమావేశంలో ఓయూ జెఏసి అధ్యక్షుడు డా. ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ బోథ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపు కొరకు గడపగడపకు ఓయూ జేఏసి ప్రచారం నిర్వహిస్తాం. బిజెపి పార్టీ అభ్యర్థి సోయం బాపూరావు గిరిజన ఆదివాసి మహిళల అక్రమ రవాణా కేసులో నిందితుడు, అమాయకమైన ఆదివాసి గిరిజన బహుజన మహిళలను అక్రమంగా రవాణా చేస్తూ గుజరాత్ లో దొరికిపోయిన దొంగ సోయం బాపురావు, ఎంపీగా కొనసాగుతున్న సోయం బాపూరావు ఎంపీ నిధులతో కొడుకు పెళ్లి, ఇంటి నిర్మాణం చేసుకున్నానని సిగ్గులేకుండా తన సొంత అవసరాలకు వాడుకున్న చరిత్ర. ప్రజలను మోసం చేసేవాడు కావాలా? ప్రజల కోసం నిరంతరం పనిచేసేవాడు కావాలో బోథ్ ప్రజలే నిర్ణయించాలి. ఇలాంటి దుర్మార్గున్ని మోసగాన్ని ఓడగొట్టాలని పిలుపునిచ్చాడు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ఒక్కడే శ్రీరామ రక్ష, కెసిఆర్ బలపరిచిన అనిల్ జాదవ్, జోగు రామన్న లను భారీ మెజార్టీతో గెలిపించి కేసిఆర్ కు గిఫ్ట్ గా ఇస్తామని తెలియజేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో నంబర్ వన్ గా ఉందని, పుట్టిన పిల్లాడి నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు పచ్చని తోరణాలుగా స్వాగతం పలుకుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి సొంతంగా ట్రాక్టర్ల తో ప్రతిరోజు పరిశుభ్రతను కాపాడుతున్నాయి. వైకుంఠధామాల నిర్మాణంలో దేశానికి తెలంగాణ ఆదర్శం. ప్రతి బీసీ కులానికి హైదరాబాద్ మహానగరంలో సొంత భవనాల నిర్మాణం సామాజిక సమానత్వానికి నిదర్శనం. ప్రతి గ్రామము నుండి మండలానికి మండలాల నుండి జిల్లాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన అద్భుతమైన రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి తాగు, ప్రతి చేనుకు సాగు నీరు, 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఇదే అభివృద్ధి ఎజెండాగా ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించి అనిల్ జాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఓయూ జేఏసి అధ్యక్షుడు ఎల్చాల దత్తాత్రేయ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు పాండు జాదవ్, మల్లెల స్వామి, అలాలి వెంకటేష్, బానోతు రవీందర్, వంశీకృష్ణ, సత్యపాల్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐ.ఎస్.ఓ. గుర్తింపు



**సికింద్రాబాద్ నవంబర్ 09 (ప్రజామంటలు):** ఉస్మానియా మెడికల్ కళాశాలకు విశిష్ట ఐఎస్ఓ 21001 గుర్తింపు దక్కింది. ఈ మేరకు గురువారం సంస్థ ప్రతినిధి శివయ్య ఐఎస్ఓ 21001 గుర్తింపు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏ వైద్య కళాశాలకు దక్కని గుర్తింపు మొదటిసారిగా ఉస్మానియా మెడికల్ కాలేజీకి లభించడం కళాశాలకు గర్వ కారణం అన్నారు. కాలేజీలో అందిస్తున్న నాణ్యమైన విద్యా ప్రమాణాలు, భద్రత, సామర్థ్యం, కళాశాలలోని గ్రీన్ ఎన్విరాన్మెంట్, అధ్యాపకుల విద్యా బోధన ఉద్యోగుల కృషి వల్లే ఇంతటి గుర్తింపు లభించిందిన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి డాక్టర్ జయ, ఫిజియాలజీ హెచ్ఓడి డాక్టర్ పద్మిని, ప్రొఫెసర్లు పద్మావతి, అనిత, ఎంపిహెచ్ఈఓ వేణు గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా కేంద్రంలో పద్మనాయక కల్యాణ మండపంలో తిగుళ్ల విషు శర్మ ఆధ్వర్యంలో నంబి వేణుగోపాలాచారి కౌశిక పర్యవేక్షణలో నిర్వహిస్తున్న శత చండీయాగం పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ .వెంట మోర సుమన్ రోజానాగలక్ష్మిముప్పాల జలజజమున తదితరులు ఉన్నారు...**

# బిఆర్ఎస్ గెలుపు కోసం దిశా నిర్దేశం



**సైదాపూర్ నవంబర్ 08 (ప్రజామంటలు):** వెన్కేపల్లి,సైదాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు ఈరోజు వెన్కేపల్లి గ్రామంలో హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి శాసన సభ్యుడుగా వొడితల సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో వెన్కేపల్లి గ్రామ పార్టీ నాయకులకు ఎన్నికల కోసం దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఆధ్యక్షుడు కొండ గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిపి ప్రభాకర్ రెడ్డి, వైస్ యంపిపి శ్రీధర్ రెడ్డి, సొసైటీల చైర్మన్లు తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ కొత్త మధుసూధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఆధ్యక్షుడు రాజయ్య, మహిళ మండల ఆధ్యక్షురాలు దేవేంద్ర, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, వార్డ్ సభ్యులు ఆంజనేయులు, శ్రీనివాస్, శేఖర్, రామ రాజు, కోప్షన్ సభ్యుడు మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీందర్, మాజీ సర్పంచ్ రవి, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు రమణాచారి నాయకులు సూర్యప్రకాష్ రెడ్డి, రాజిరెడ్డి,రామస్వామి, బిక్షపతి, శ్రీనివాస్, కిరణ్, వెంకటేశం, అనిల్, శ్రీధర్, తిరుపతి, రవి, గంగాధర్, రజినికాంత్, కుమార్, వంశీ కృష్ణ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్‌లో చట్టాలపై అవగాహన సదస్సు



**హుజూరాబాద్ నవంబర్ 09 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో గురువారం లీగల్ సర్వీస్ డే సందర్భంగా లీగల్ అవేర్నెస్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకి చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో డివి నాగేశ్వరరావు సీనియర్ సివిల్ జడ్జ్, జి. స్వాతి సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ లు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు హక్కులు, బాధ్యతలు ఇచ్చిందని దీనిని సరిగా వాడుకోవాలని, ఏది చేసినా చట్టంకి లోబడి చేయాలని, ఎవరికి ఏమైనా అన్యాయం జరిగితే చట్టపరంగా సవాలు చేయవచ్చని, ముఖ్యంగా అమ్మాయిలు ఏదైనా సమస్య కలిగితే 100 కి ఫోన్ చేసి తగిన సహాయం పొందవచ్చని, షీ టీమ్స్ ఎల్లప్పుడు పనిచేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు, అడిషనల్ మెజిస్ట్రేట్ స్వాతి, ఏ జి పి శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అలాగే లోక్ అదాలత్ సభ్యులు యతిపతి అరుణ్, న్యాయవాదులు కే. సమ్మయ్య, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అలాగే పాఠశాల నుండి కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (09-11)_times of varha main (13-2).qxd 11/10/2023 5:51 AM Page 5



# మంథని గడ్డపై బహుజనులు జెండా పాతుదాం. అగ్రవర్ణపు అహంకారాన్ని సూడో బహుజన వాదాన్ని తరిమి కొడుదాం

**బి ఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి.**



భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ (ప్రజామంటలు) : మంథని గడ్డపై బహుజనుల జెండా పాతుదామని బహుజనులను పాలనలో భాగస్వామ్యులను చేసి అగ్రవర్ణపు అహంకారాన్ని సూడో బహుజన వాదాన్ని మంత్రపురి నుండి తరిమి వేద్దామని మంథని నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి (సిఎన్ ఆర్) అన్నారు. ఆ మార్పు బీఎస్పీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. గురు వారం అయన నామినేషన్ వేశారు. మంథని ప్రధాన రహదారి నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

మార్గ మధ్యలో అంబేద్కర్ విగ్రహా నికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా హాజరైన ఆశేష జానవాహిని ని ఉద్దేశించి ఆయన మాట్లాడాతూ ప్రశాంతతకు నిలయమైన మంత్రపురిని హత్యలు అరాచకాలు దోపిడి దౌర్జన్యలకు మారుపేరుగా మార్చారనిగత పాలకులకు భిన్నంగా బిఎస్ పి పాలనా ఉంటుందని ఇది ముమమ్మాటికీ బహుజనుల రాజ్యాంగా సాగుతుందనిన్నారు. మహనీయుడు అంబేద్కర్ అందించిన ఓటు అనే వజ్రాయుధం తో మంథని లో మార్పుకు శ్రీకారం చుట్టాలని ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ లకు ఆయన పిలుపునిచ్చారు. సెంటి మెంటు అస్త్రం తో ఒకరు వారసత్వం తో మరొకరు ఈ ప్రాంతాన్ని పాలిస్తూ ఈ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రయివేట్ సంపదలను. చివరకు సహజ వనరులను కూడా కొల్లగొడుతూ కోట్లకు పండగలేత్తు తున్నారు. కానీ ఈ ప్రాంతం ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపలేక పోతున్నారని ఆయన ప్రస్తుత పాలకుల ను తీవ్రంగా దుయ్య బట్టరు. బహుజనుల బిడ్డగా మీ ముందుకు వచ్చానని ఒకసారి ఓటుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే బహుజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయన హామి ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయక త్వంలో మంథని నియోజకవర్గంలో బి ఎస్ పి జెండా ఎగురడం ఖాయం మని అన్నారు. ఆయన వెంటనే బహుజను నాయకులు కార్యకర్తలు. హాదేవపూర్ మహా ముత్తారం. మలహార్ కాటారం. మంథనికమాన్ పూర్ రామగిరి పాలిమేల. ముత్తారం. మండలాల ప్రజలు పాల్గొన్నారు.


## మైనార్టీలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ పార్టీ

**-మైనారిటీ నాయకుడు ఎండి జాకీర్ హుస్సేన్..**



జమ్మికుంట నవంబర్ (ప్రజా మంటలు) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఖాదర్ హాలిమ మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీలకు చేసింది ఏమీ లేదని గత సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ ముస్లింలకు రిజర్వేషన్ మైనార్టీ బందు మైనార్టీ లోన్స్ హుజురాబాద్ నియోజకవర్గంలో కో ఆప్షన్ నెంబర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే మైనారిటీలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ పార్టీఅని అన్నారు. మసీద్ కమిటీ సభ్యులు తో రాజీనామా చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంతో సేవ చేసినానని ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో పార్టీని రాజీనామా చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సర్వర్ ఎండి దావుద్ ఎండి రసూల్ ఎండి ఫహీం ఎండి ఫయాజ్ఎండి సాదిక్ ఎండి సద్దాం ఎండి మౌలానా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ బూత్ స్థాయి కమిటికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు



సైదాపూర్ నవంబర్ 09 (ప్రజామంటలు): సైదాపూర్ గ్రామ బూత్ స్థాయి కమిటి సమావేశాన్ని సైదాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు పుసాల అశోక్ అధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ తనయుడు యువ నాయకుడు వొడితల ఇంద్రనిల్ బాబు, సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ కష్టపడి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మన ఎమ్మెల్యే అభ్యర్థినీ వొడితల సతీష్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలని సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొనే తీసుకొవాలని గ్రామ గ్రామాన ప్రతి కుటుంబానికి అందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గూర్చి తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించినటువంటి మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ప్రతి కుటుంబానికి తెలపాలని కోరారు. 30వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు శ్రీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సైదాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ చందా శ్రీనివాస్ ,వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి , సైదాపూర్ ఎంపిటిసి తొంట ఓదెలు, %రూూజా% చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సొమరపు రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధన కార్యదర్శి చేల్మల రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు దేవేంద్ర వార్డు సభ్యులు బోనగిరి అనిల్, పొడిశెట్టి అజయ్, గొల్లపల్లి నర్సమ్మ, పొడిశేట్టి అనూష, కూతురు విద్వాన్ రెడ్డి, కనుకుంట్ల విజయ్ కుమార్, అనగోని వీరన్న గౌడ్, పైడిపల్లి రవీందర్ గౌడ్, కొడం సురేష్, గొల్లపెల్లి కనకయ్య, వెన్నమల్ల రమేష్, భూపెల్లి రవీందర్, ఎండి రఫీ, పొడిశెట్టి కొమురయ్య, దొనికేన రమేష్, బిమగోని రాములు, కస్తూరి బొందయ్య, భూపెల్లి జన్నయ్య మద్దెల నిఖిల్, దొంత సురేష్, రాగుల మహేష్ బాబు, ముజ్జిగ సాగర్, వేముల సురేష్, వేముల సాయి కుమార్, బండారి శరత్ కుమార్, వెన్నమల్ల పృధ్వీరాజ్, జవాజీ అభిషేక్, ముజ్జిగ రామకృష్ణ, వేముల శివ క్రిష్ణ మరియు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ పశ్చిమలో మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి నామినేషన్



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎంఎల్ఏ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. అదే విధంగా ఏఐఎఫ్‌బి సింహం గుర్తు పై మరో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాది కాంగ్రెస్ పార్టీ కుటుంబం నాకు ఇప్పటికీ అధిష్టానం మీద నమ్మకం ఉంది కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తారని, సింహం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు ముందు భద్రకాళి ఆలయంలో రాఘవ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.... ఈ ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు జంగా రాఘవరెడ్డి మధ్య మాత్రమే పోటీ ఉంటుందని,కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తనకు ప్రత్యర్థి కాదని జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు.



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షురాలుగా సింగం పద్మ ను పట్టణ అధ్యక్షుడు వీరభత్తిని అనిల్ కుమార్ నియమించారు. ఈ నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కథలాపూర్ లో బిజెపి పార్టీ ఆఫీస్ ప్రారంభించిన తుల ఉమ





కథలాపూర్ నవంబర్ 09 (ప్రజా మంటలు): కథలాపూర్ మండల కేంద్రం లో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభి ంచిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తుల ఉమా ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2014 జులై 5 ఆశీర్వదించి కథలాపూర్ ప్రజలు జెడ్పిటిసి చైర్ప ర్సన్ గా గెలిపించారని మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్నానని మరొక్కసారి వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి రజక సంఘం అధ్యక్షుడిగా చేరాల తిరుపతి





భీమదేవరపల్లి నవంబర్ 09 (ప్రజామంటలు): భీమదేవరపల్లి రజక సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రజక సంఘం మండల అధ్యక్షుడిగా భీమదేవరపల్లి గ్రామానికి చెందిన చేరాల తిరుపతి ఎంపికై నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా ముల్కనూరు గ్రామానికి చెందిన గుడి కందుల శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి రాజయ్య, దేవరాజు శంకర్, గూడెల్లి యాదగిరి, గుడికందుల సాంబయ్య, ప్రధాన కార్య దర్శిగా ఎదునూరి శ్రీధర్, సహాయ కార్యదర్శిలుగా నాగవెల్లి మొగిలయ్య పున్నం రాజు, కోశాధికారిగా గుడి కందుల తిరుపతి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా రాచర్ల సార య్య, నాగవెల్లి మల్లయ్య, మండల కమిటీ సభ్యులుగా గుడికందుల రంజిత్, కుమారస్వామి, నాగవెల్లి రుద్రయ్య, నాగవెల్లి సంపత్, మేడిశెట్టి నరేష్, దేవరాజు లింగయ్య, రాదండి సంపత్, ముప్పు వెంకటయ్య లు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా చేరాల తిరుపతి మాట్లాడుతూ, రజక సంఘానికి మండల అధ్యక్షుడిగా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఓపెనింగ్ చేసిన సతీష్ బాబు



ఎల్కతుర్తి నవంబర్ 09 (ప్రజామంటలు): ఎల్కతుర్తి గ్రామంలో మండలానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే సతీష్ బాబు జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఇనిగాల పెద్దిరెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న. పాల్గొన్న ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మండల పార్టీ ప్రెసిడెంట్ గొడిశాల సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ అల్లకొండ రాజు వార్డు సభ్యులు శ్రీకాంత్ యాదవ్ జంపాల రజనీకాంత్, ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జంగం రాజు, సీనియర్ నాయకులు గొల్ల మహేందర్, మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, తదితరులు

## లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు సూచనలు

జగిత్యాల నవంబర్ 09 (ప్రజామంటలు): ప్రతి పెన్షనర్, తేదీ. సర్వీస్ మరియు కుటుంబ పెన్షనర్ విధిగా 01.11.2023 నుంచి 31.03.2023 వరకు ప్రతి పెన్షనర్ అనగా సర్వీస్ పెన్షనర్ టీ యాప్ ద్వారా మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ను సమర్పించాలని, అందుకు సూచనలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జీవో నెంబర్. 315 ప్రకారము ఫ్యామిలీ పెన్షనర్స్ అనగా పెన్షన్ పొందుతున్న, 1. విడాకులు పొందిన కూతురు, 2. డైవర్సిడి డాటర్, 3. మైనర్ పెన్షనర్స్, 4. పెన్షన్ పొందుతున్న వికలాంగులు... మొదలగువారు తమ లైఫ్ సర్టిఫికెట్ను నేరుగా సంబంధిత ట్రెజరీ కార్యాలయాలలో అందచేయాలని హరి ఆశోక్ కుమార్ సూచించారు.

## పద్మారావు నగర్‌లో బీజేపీ ఇంటింటి ప్రచారం

సనత్ నగర్ నవంబర్(ప్రజామంటలు ) : సనత్ నగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్తి మర్రి శశిధర్ రెడ్డి తరపున ఆయన తనయుడు మర్రి పురూరవరెడ్డిబన్సీలాల్ పేట డివిజన్ బీజేపీ నాయకులతో కలసి పద్మారావునగర్ లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన బీ.ఆర్.ఎస్ సర్కార్ ను ఇంటికి సాగనంపాలనివచ్చే ఎన్నికల్లో బీసీని ముఖ్యమంత్రిని చేసే బీజేపీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పద్మారావునగర్ ప్రాంతంలోని తాడి కాంపౌండ్ చౌరస్తాబలరామ్ కాంపౌండ్బ్రూక్ బాండ్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ బీజేపీ నాయకులు హరినాథ్ నాయిసురేశ్ కుమార్వై.శ్రీనివాస్ఉమేశ్ ఖండేల్వాల్శివరామకృష్ణదుర్గా ప్రసాద్అండాలుశ్రీకాంత్శ్రీకర్గుంటి సత్యనారాయణ అంబాల ఈశ్వర్ బాబువిజయ్ కుమార్చంద్రపాల్ రెడ్డిరాజీవ్ దేశ్ పాండేరవి టెండుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన చెన్నమనేని శ్రీనివాస్ రావు




కోరుట్లనవంబర్ (ప్రజా మంటలు) : సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్ రావు (సిఎస్ఆర్) గురువారం రోజు అట్ట హాసంగా నామినేషన్ దాఖలు చేశా రు. సుమారు వేల మంది అను చరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లి కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనం తరం చెన్నమనేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కోరుట్ల నియోజకవర్గ గల్ఫ్ బాధితులు రైతుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకే ఎమ్మెల్యేగా పోటి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోనే అత్యధికంగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలోని గల్ఫ్ కార్మికులుబీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. చెరుకువరి రైతుల సంక్షేమానికి పాటు పడతానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

# హస్తం మీ నేస్తం - గెలిపించండి ఆశీర్వదించండి

**పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం**

**కాంగ్రెస్‌లో పార్టీల నుండి భారీ చేరికలు**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్/ భీమదేవరపల్లి నవంబర్ (ప్రజామంటలు) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి శూన్యమని హుస్నా బాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిమాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయభేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం గురువారం భీమదేవరపల్లి మండలంలోని గొల్లపల్లి ముస్తఫ పూర్‌గట్ల నర్సింగా పూర్‌రాంనగర్ బోల్లోని పల్లె మంగళపల్లె రాంనగర్ తండాల్లో పొన్నం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తొలుత కొత్తకొండలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరిన వారికి పొన్నం కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రభాకర్ కు ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అసమర్థత ఎమ్మెల్యే వల్ల హుస్నాబాద్ నియోజక వర్గం వెనుకబడి పోయిందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేయని ఎమ్మెల్యే ను ఏమనాలో అని అడిగారు. చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్తాన్నని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరవేర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని??మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం??గృహ జ్యోతి??యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.? లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. ? వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం తో పాటుగా భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి అయిలయ్యజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డా. పెరుమాండ్ల రామ కృష్ణమాజీ మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మ రెడ్డిప్రకాష్మాజీ ఎంపిపి అశోక్ ముఖర్జీ కొత్త కొండ మాజీ దేవస్థాన చైర్మన్ లు చంద్ర శేఖర్ గుప్తా పిడిశెట్టి కనుకయ్యకొడకండ్ల సుదర్శన్ రెడ్డికొలుగూరి రాజు ఆదరి రవిమండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్కన్నె వేన కుమార్ స్వామి పూదరి రవీందర్ నేతుల సంపత్ ఎదులా పురం తిరుపతిచంద రాజు శంకర్మాడుగుల చింటుసయ్యద్ బాషాగజ్జెల సురేష్బోల్లం పల్లి కాంతారావుమాడుగుల సంపత్నాగరాజురావుల రాజుకిరణ్కొంగడ సమ్మయ్యకంకల సమ్మయ్య గుర్రాల భాస్కర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (09-11)_times of varha main (13-2).qxd 11/10/2023 5:51 AM Page 6



# నేటినుంచి పవన్ వారాహి యాత్ర

**అవనిగడ్డలో ప్రారంభం కానున్న వారాహి**

**ఐదురోజులపాటు కొనసాగింపు: నాదెండ్ల**

**గుంటూరు,సెప్టెంబర్30:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ప్రజల్ని ఓ శక్తిగా మలిచేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లాలో అవనిగడ్డలో మొదలయ్యే యాత్ర అక్టోబర్ 1 నుంచి 5 రోజులపాటు షెడ్యూల్ ఖరారు అయిందన్నారు. నాలుగు నియోజక వర్గాలు అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ యాత్రలో పాల్గొని వారాహి విజయాత్రను సక్సెస్ చేయాలని నాదెండ్ల కోరారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారాహి వాహనంపై నుంచి పవన్ ప్రసంగిస్తారు. మరోవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ చేయనున్న మోత మోగిద్దాం కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ వారాహి విజయాత్రకు మద్దతు పలికిన టీడీపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి. ఎన్నికల వాతావరణం ఏర్పడుతున్న సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయనివ్వలేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా సైతం వారిపై కేసులు నమోదు చేసి వేధించారని తెలిపారు. వ్యవస్థలను ఉపయోగించుకుని, పోలీసులను ఇబ్బంది పెడుతూ ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్ష తీర్చుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు లాంటి నేతలపై కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడాన్ని గమనిస్తే ఏపీకి పెట్టుబడులు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో వేధింపుల పర్వం కొనసాగుతోందని, అభివృద్ధి జాడ కనిపించడం లేదన్నారు నాదెండ్ల మనోహర్. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు గమనించి ప్రజలు టీడీపీ, జనసేనకు మద్దతు తెలిపి వైఎస్సార్ సీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో పార్టీ కార్యక్రమాలు, సీఎం జగన్ బటన్ నొక్కే కార్యక్రమాలు చేయడంపై విమర్శలు చేశారు. ఆయన తన ఆఫీసు నుంచే బటన్ నొక్కవచ్చని, కానీ జగన్ భారీ బహిరంగ సభలు నిర్వహించి ప్రతిపక్షాలపై విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ అని, వై ఏపీ నీడ్ జగన్, ఏపీకి జగన్ ఎందుకు అవసరమో చెప్పాలని వైసీపీ శ్రేణులు కార్యక్రమాలు చేపట్టాయి. అసలు రాష్ట్రానికి జగన్ అవసరమే లేదని అందరూ చెబుతున్నారని వ్యాఖ్యానించారు.ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి జగన్ మోసం చేశాడని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. టీచర్ల నియామకం, పోలీస్ విభాగంలో కానిస్టేబుల్స్ నియామకం జరిగిందా అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి జగన్ మోసం చేశాడని చెప్పారు. సమయానికి జీతాలు కూడా ఇవ్వడం లేని ప్రభుత్వం జగన్ ఘనత అన్నారు. 8 సార్లు కరెంట్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు పెంచినందుకు జగన్ కావాలా? రాష్ట్రాన్ని 9 లక్షల 60 వేల కోట్లు అప్పుల్లోకి నెట్టినందుకు రాష్ట్రాన్ని జగన్ పాలించాలా అని నిలదీశారు. రైతులకు గిట్టుబాటు ధర ఎందుకు ఇవ్వలేదు. జగనన్న ఇల్లులు ఎన్ని కట్టించి ఇచ్చారు. నిధుల దుర్వినియోగం జరిగింది. అమరావతి రాజధాని అయితే ప్రయోజనం ఉండేది, కానీ ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. 3 రాజధానులు అని జగన్ సాకులు చెబుతున్నారు. 2021 కల్లా పోలవరం నుంచి నీళ్లు ఇస్తామని జగన్ చెప్పారు. కానీ ఈరోజుకు ప్రాజెక్టు పూర్తి కాలేదు. పోలవరం ఎత్తు సైతం తగ్గించేందుకు ఒప్పుకుని కేంద్రం వద్ద సంతకాలు చేయడం వైసీపీ సర్కార్ వైఫల్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం ద్వారా సమస్యలు పెరిగాయి. గంజాయి ప్రతి సందులో దొరుకుతుంది, అది కూడా జగన్ పాలనలోనే సాధ్యమైందని చురకలు అంటించారు. వైసీపీ నేతలు ప్రజల ఇంటింటికి వచ్చినప్పుడు మీకు జరిగిన అన్యాయంపై వారిని ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు.

# విద్యార్థులకు ఉచిత ఇంటర్నెట్ హామీ

**కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,సెప్టెంబర్30:** ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ విద్యార్థులకు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామన్న హామీని మేనిఫెస్టోలో చేర్చాలని నిర్ణయించింది. శుక్రవారం గాంధీభవన్‌లో కమిటీ రెండో సమావేశం నిర్వహించి వివిధ వర్గాల ప్రతినిధులపై చర్చించింది. సమావేశం అనంతరం టిపిసిసి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల నుంచి సలహాలు, వినతులు స్వీకరించేందుకు అక్టోబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కార్మిక సంఘాలు, బిసి సంఘాలు, మాజీ సైనికోద్యోగుల సంఘాలు తమ వినతులను మహాకూటమికి సమర్పించాయి. ఆటో డ్రైవర్లకు మేలు చేసే సంక్షేమ పథకాన్ని కూడా మేనిఫెస్టోలో చేర్చుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. అంతకుముందు, టిపిసిసి వ్యూహ కమిటీ తన మూడవ సమావేశాన్ని నిర్వహించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల వ్యూహాలకు రూపకల్పన చేసింది.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



**భీమదేవరపల్లి నవంబర్ (ప్రజామంటలు) :** భీమదేవరపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నవంబర్ నుండి వరకు నిర్వహించే బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వంతోపాటు ప్రజలందరూ సామాజిక బాధ్యతతో పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సునీతడిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కళ్యాణిసూపెర్వైజర్స్ సుశీలఅనితాదేవికేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోతిఅధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటిలకు కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు



**జగిత్యాల నవంబర్ (ప్రజా మంటలు) :**
జగిత్యాల జిల్లా కండ్లపల్లి మోడల్ స్కూల్ కి చెందిన కావ్య శ్రీహర్షితస్ఫూర్తిఅమూల్యలు ఎంపికయ్యారు ఈ నెల నుండి వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటిలకు జగిత్యాల జిల్లా కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ బాయ్స్‌గర్ల్స్ ఉమ్మడి కరీంనగర్ బాస్కెట్బాల్ టీమ్ కి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగసుధ రాణి గారు పీడీ వినీత్ అజీమ్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.”

# మీ కల్వకుంట్ల స్కామ్‌ల గురించీ చెప్పండి

**6 గ్యారంటీలను చూసి కేసీఆర్‌కు చలిజ్వరం పుట్టుకుంది**

**కేటీఆర్ మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నారు**

**కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్30(ఆర్ఎన్ఎ):** రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు అదే స్థాయిలో ప్రతిస్పందించారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తూ కేటీఆర్ ట్వీట్ చేయగా.. కాంగ్రెస్ నేతలు రేవంత్‌డ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను చూసి కేసీఆర్?కు చలి జ్వరం పట్టుకుంటే.. కేటీఆర్ ఏమో పూర్తిగా మతి తప్పి నట్టుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నిండా అవినీతిలో మునిగి, నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే మీరా కాంగ్రెస్ గురించి మాట్లాడేదంటూ ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రంపై గాలి మాటలను కాసేపు పక్కనబెట్టి, తెలంగాణలో కల్వకుంట్ల స్కామ్‌ల గురించి చెప్పాలన్నారు. దళిత బంధులో 30 శాతం కమీషన్లు దండుకుంటున్నామని.. స్వయంగా కేసీఆర్ ఒప్పుకున్న సంగతి గురించి చెప్పాలంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్‌ను నిలదీశారు. లిక్కర్ స్కామ్‌లో కేటీఆర్ చెల్లి కవిత రూ.300 కోట్లు వెనకేసుకుందని.. దేశమంతా చెప్పు కుంటున్న మాటల గురించి చెప్పాలన్నారు. భూములు, లిక్కర్ అమ్మితే తప్ప తెలంగాణలో పాలన సాగటం లేదని.. కాగ్ స్పష్టం చేసిన విషయం గురించి చెప్పాలంటూ దుయ్యబట్టారు. తెలంగాణలో ఎన్ని ప్రభుత్వ భూములను అమ్ముకున్నారో, ఎన్ని ఎకరాలను తమ రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టారో.. ఎంత మంది తమ బినామీ బిల్డర్లతో హైదరాబాద్ మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారో..

ఎన్ని లక్షల చదరపు అడుగుల స్థలాలు తమ మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయో.. అన్నీ 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. లెక్కలతో సహా తేలుస్తామన్నారు. ఈ క్రమంలోనే 'కాంగ్రెస్?ను అడ్డుకోవడం నీ వల్ల కాదు.. నీ తండ్రి వల్ల కూడా కాద'ని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్వీట్‌కు.. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్‌ను లూట్, సూట్ సర్కారుగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ.. కే టాక్స్ వసూలు చేయడానికి అలవాటు పడిందని విమర్శించారు. కే టాక్స్ రూపంలో రూ.1000 కోట్లు వసూలు చేశారని కోమటిరెడ్డి ఆరోపించారు. కేటీఆర్ ఎజెండా ఫ్యామిలీ ఫస్ట్ అని.. ప్రజలు లాస్ట్ అంటూ విమర్శలు గుప్పించారు. గత 9 ఏళ్లుగా బీఆర్ఎస్ ఇదే చేస్తోందని ధ్వజమెత్తారు. ఫేక్ యువరాజు కేటీఆర్ కార్పొరేట్‌లను దోచుకుంటున్నారని.. కేసీఆర్ ప్రజలను వంచనకు గురి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.900 కోట్లు.. వారి బినామీల అకౌంట్‌లలో రూ.90 వేల కోట్లు జమ చేసుకున్నారని ఆరోపించారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. అవినీతిపరులను జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు.

# స్వామినాథన్ కు భారతరత్న ఇవ్వాలి

**వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్30:** డాక్టర్ స్వామినాథన్ లాంటి మహనీయులు యుగానికి ఒక్కరు పుడతారని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్త మరణం బాధాకరమన్నారు. చెన్నైలోని తారామణిలో స్వామినాథన్ భౌతికకాయానికి ఆయన నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్త మరణం బాధాకరమన్నారు. చెన్నైలోని తారామణిలో సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ భౌతికఖాయానికి మంత్రి నిరంజన్?రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి అంత్యక్రియల్లో హాజరయ్యారు. మంత్రి వెంట వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్‌రావు, తెలంగాణ సీడ్స్ సంస్థ ఎండీ డాక్టర్ కున్‌సోత్ కేశవులు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆకలితో అలమటించి.. లక్షలాది మంది చనిపోయిన పరిస్థితి చూసి చలించి వైద్య విద్య వదిలేసి వ్యవసాయ విద్య ఎంచుకుని, పరిశోధకుడిగా మారి ప్రపంచ ప్రఖ్యాతిగాంచారని మంత్రి కొనియాడారు. పరిశోధకుడిగా తిండిగింజలను అందించి ఆకలిని రూపుమాపేందుకు కంకణం కట్టుకున్న శాస్త్రీయ యోధుడు.. మానవాళి జీవిస్తున్న ఈ వందేళ్లకాలంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అతి కొద్దిమందిలోని అద్భుతమైన శాస్త్రవేత్త స్వామినాథన్ అని మంత్రి అన్నారు. ఆయన సారధ్యంలో ఏర్పడిన కమీషన్.. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని సూచించింది. జాతీయ స్థాయి కమీషన్ వేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కారు, స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తానన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశాయని మంత్రి నిరంజన్?రెడ్డి ఆరోపించారు. రెండు నెలల క్రితమే స్వామినాథన్‌ని కలిసాం : స్వామినాథన్ మొదటి ఆహార పురస్కార విజేతగా భారతదేశం ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచారని మంత్రి పేర్కొన్నారు. రెండు నెలల క్రితమే వారిని వ్యక్తిగతంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నానని చెప్పారు. 'తెలంగాణ రాష్ట్రానికి వస్తాను.. వార్తలు చూస్తున్నాను.. ఆరోగ్యం కుదుటపడితే వస్తాను' అని చెప్పారని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు స్వామినాథన్ తెలంగాణకు వస్తానన్న ఆసక్తి తమలో స్ఫూర్తి నింపిందని అన్నారు. వారి దార్శనికత ఎంతో గొప్పదని, కేవలం పరిశోధకుడే కాదు ఆయన.. భావితరాల అవసరాలు గుర్తెరిగి చిత్తశుద్ధితో ప్రజలే కేంద్రబిందువుగా పనిచేశారని తెలిపారు. తెలంగాణ రైతాంగం పక్షాన, ప్రజల పక్షాన, ప్రభుత్వం పక్షాన వారికి శిరస్సు వచ్చి శ్రద్ధాంజలి ఘటించామని మంత్రి చెప్పారు. స్వామినాథన్ సిఫార్సులు మోదీ సర్కారు అమలు చేయకపోవడం దురదృష్టకరమని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# లోకేష్‌కు వాట్సాప్ ద్వారా నోటీసు పంపిన సీఐడీ

**4న విచారణకు రావాలని నోటీసు**

**విజయవాడ,సెప్టెంబర్30** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సీఐడీ అధికారులు.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు వాట్సాప్ ద్వారా నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసుల్లో.. అక్టోబరు 4వ తేదీ ఉదయం 10 గంటలకు సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు. దాంతోపాటు 41ఏ నోటీసును కూడా వాట్సాప్ ద్వారా జారీ చేశారు. ఈ క్రమంలో తనకు నోటీసులు అందినట్టు వాట్సాప్ ద్వారా నారా లోకేశ్.. సీఐడీ అధికారులకు రిప్లై ఇచ్చారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ వ్యవహారంకి సంబంధించి.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తాజాగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం )హైకోర్టు)లో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. గతేడాది నమోదు చేసిన కేసులో ఆయన పేరును తాజాగా సీఐడీ చేర్చింది. ఈ మేరకు విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ అధికారులు తాజాగా మెమో సమర్పించారు. ఈ కేసులో ఏ14గా లోకేశ్ ను పేర్కొంది. దీంతో ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిపింది. విచారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదనలు వినిపించారు. ఈ కేసులో లోకేశ్ కు సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు ఇస్తామని.. దానికి సంబం ధించిన నిబంధనలు పాటిస్తామని కోర్టుకు తెలిపారు. సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున.. ముందస్తు బెయిల్‌పై విచారణను ముగిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఈ క్రమంలో శనివారం నారా లోకేష్‌కు వాట్సాప్ ద్వారా సీఐడీ అధికారులు నోటీసు పంపిం చారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి.. ఈ నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసు తాను అందుకున్నట్లు లోకేశ్.. సీఐడీకి వాట్సాప్‌లో తిరిగి సమాధానం ఇచ్చారు. అయితే, టీడీపీ ఎంపీ గల్లా కార్యాలయంలో ఉన్న లోకేష్ వద్దకు వెళ్లి.. నోటీసు ఇచ్చినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. ఈ నెల 4న తేదీన సీఐడీ కార్యాలయంలో విచారణ ఉంటుందని లోకేష్‌కు చెప్పామని అధికారులు తెలిపారు.

# ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి బిఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి

**జమ్మికుంట (ప్రజా మంటలు )** జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ శుక్రవారం రోజు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసే ప్రజా ఆశీర్వాద ర్యాలీకి రాష్ట్ర ఆర్థిక ?వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, నియోజకవర్గంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల వ తారీఖున జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా సమర్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ టంగుటూరు రాజకుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి సి ఎ పి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ కౌన్సిలర్స్ వార్డు అధ్యక్షులుయువకులునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల్లోనే 4 విజయాలు సాధించారు

**'ఇస్రో'కు పునరుజ్జీవం పోసిన ప్రధాని మోదీ**

**ప్రధాని మోదీపై అమిత్ షా ప్రశంసలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30(ఆర్ఎన్ఎ):** ప్రధాని నరేంద్రమోదీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంశల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల కాల వ్యవధిలోనే పార్లమెంట్ నూతన భవనం, చంద్రయాన్-3, జీ20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు ఇలా ఏకంగా నాలుగు విజయాలు నమోదు చేశారని కొనియాడారు. వీటిని సాధించాలంటే వేరేవాళ్లకి ఇంకో 50 సంవత్సరాలు పట్టేదని వ్యాఖ్యానించారు. శనివారం అహ్మదాబాద్‌లో నిర్వహించినటువంటి ఓ సభలో అమిత్ షా మాట్లాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అయిన 'ఇస్రో'కు ప్రధాని మోదీ పునరుజ్జీవం పోశారని పేర్కొన్నారు. అలాగే శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని ప్రశంసించారు. అలాగే భారత్ జీ20 సదస్సుకు సారథ్యం వహించి.. ఈ సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన, అభివద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందేశాన్ని ప్రధాని మోదీ పంపారని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడుగుపెట్టడమే కాకుండా చట్టసభల్లో మహిళలలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర సృష్టించారని కొనియాడారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. అయితే ఇవన్నీ కూడా కేవలం 3 నెలల్లోనే పూర్తి చేశారని, ఇంకెవరికైనా ఈ విషయాల్లో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుందని వివరించారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడిపోయినటువంటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి మోదీనే తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. అలాగే వినాయక పర్వదినాన కొత్త పార్లమెంట్ భవనంలో ఈ బిల్లుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అసాధ్యం అనుకున్న వాటిని సుసాధ్యం చేసిన ఘనత ప్రధాని మోదీదే అని వ్యాఖ్యానించారు. అలాగే అంతరిక్ష పరిశోధనలో ఇండియాను అగ్రస్థానంలో నిలిపేలా చేసేందుకు ఇస్రోకు పునరుజ్జీవం పోయడంతో సహా శాస్త్రవేత్తల్లో ప్రధాని మోదీ స్ఫూర్తి నింపారని అన్నారు.అలాగే చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం వల్ల ప్రపంచమంతా మనవైపు చూసేలా చేశారని పేర్కొన్నారు. జీ20 సదస్సులను అనేక దేశాలు నిర్వహించాయని.. కానీ కేవలం ఇండియాలో నిర్వహించినటువంటి సమావేశంలో మాత్రమే ప్రపంచ దేశాధినేతలంతా ఏకతాటిపైకి వచ్చారని వ్యాఖ్యానించారు. మరోవైపు అంతర్జాతీయంగా ఉన్నటువంటి భౌగోళిక రాజకీయ సవాళ్ల నడుమ రష్యా, చైనాతో పాటు అమెరికా వంటి దేశాలను సైతం ఒకేతాటిపైకి తెచ్చి ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించారని పేర్కొన్నారు. అంతేకాదు జీ20లో ఆఫ్రికా యూనియన్ సభ్యత్వానికీ సైతం ప్రధాని మోదీ కృషి చేశారని అన్నారు అమిత్ షా. ఇదిలా ఉండగా.. మరోవైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఇప్పటికే బీజేపీ సర్కార్‌ను గద్దె దింపాలనే లక్ష్యంతో విపక్ష పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఈ ఏడాది చివర్లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. అవి లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# చంద్రాబాబు మాజీ పిఎస్ శ్రీనివాస్ సస్పెన్షన్ స్కిల్ కేసులో నిందితుడిగా సిఐడి కేసు

**విజయవాడ,సెప్టెంబర్30:** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మాజీ పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌ను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వ సర్వీస్ రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకుంది. అనుమతి లేకుండా అమెరికా వెళ్లారని శ్రీనివాస్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పెండ్యాల శ్రీనివాస్ ప్రస్తుతం ప్రణాళికా విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్నారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులను సీఎస్ జవహర్‌రెడ్డి జారీ చేశారు. సిల్క్ డెవలప్‌మెంట్ కేసులో శ్రీనివాస్‌ను కూడా నిందితుడిగా సీఐడీ చేర్చింది. చర్యలు తీసుకున్న అధికారులు శుక్రవారంలోగా రావాలని శ్రీనివాస్‌కు అధికారులు నోటీసు ఇచ్చారు. కానీ ఆయన అమెరికా నుంచి తిరిగి రాలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెండ్యాల శ్రీనివాస్ కొంత కాలం పీఎస్‌గా పని చేశారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగి. డిప్యూటేషన్ పై సీఎం వద్ద పని చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ ఆయన మాతృశాఖకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఆయన ఇంట్లో ఓ సారి ఐటీ దాడులు జరిగాయి. ఆ దాడులకు సంబంధించి మీడియాలో అనేక ప్రచారాలు జరిగాయి. అయితే రెండు లక్షల నగదు మాత్రమే ఆయన ఇంట్లో ఉందని.. అది నిబంధనలకు అనుగుణంగానే ఉన్నందున ఆ మొత్తం కూడా తిరిగి ఇచ్చి వెళ్లినట్లుగా ఐటీ అధికారులు రసీదులు ఇచ్చారు. స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు విషయంలో పెండ్యాల శ్రీనివాస్‌ను కూడా సీఐడీ నిందితునిగా చేర్చింది. అయితే ఇటీవల ఆయన అమెరికాకు వెళ్లారు. గత రెండేళ్లుగా ఆయన ప్రభుత్వంలోనే పని చేస్తున్నారు. కానీ వైద్య పరీక్షల కోసం ఆయన అమెరికా వెళ్లినప్పుడు ఈ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. కేసు గురించి బయటకు వచ్చింది కాబట్టే పెండ్యాల శ్రీనివాస్ అమెరికాకు పారిపోయాడని సీఐడీ అంటోంది. అయితే రెండేళ్లు ప్రభుత్వంలోనే పని చేస్తున్నాడని అనారోగ్యం కారణంగా అధికారికంగా సెలవు తీసుకుని అమెరికా వెళ్లాడని .. ప్రభుత్వంలో అధికారికగా ఉన్న రెండేళ్ల పాటు ఎందుకు ఆయనను ప్రశ్నించలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. సీమెన్స్, డిజైన్ టెక్ తో కలిసి ఏపీ ప్రభుత్వం విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన స్కిల్ డెలవప్‌మెంట్ సెంటర్ల విషయంలో నిధుల దుర్వినియోగం జరిగిదని.. డబ్బులు దారి మళ్లించారని.. చంద్రబాబు కుటుంబానికి లబ్ది కలిగిదంని ఆరోపిస్తూ.. సీఐడీ అధికారులు కేసులు పెట్టారు. డబ్బులు ఎలా దారి మళ్లాయో పెండ్యాల శ్రీనివాస్‌కు తెలుసని.. ఆయనను విచారించాలనుకుంటే విదేశాలకు పారిపోయారని సీఐడీ చెబుతోంది.

# మంత్రపురి నీలి మయం. -డప్పు ధరువులు

**నినాదాలతో దుమ్ము రేపిన బీఎస్పీ శ్రేణులు అట్టహాసంగా చల్లా నామినేషన్.**

**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్(ప్రజామంటలు) :** బీఎస్పీ మంథని అభ్యర్థి నామినేషన్ సందర్భంగా నియోజకవర్గం లోని అనేక ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల తో మంత్రపురి ప్రధాన రహదారి శోభను సంతరించుకుంది. వేలాది కార్యకర్తల నినాదాలు డప్పుల దరువులతో మంథని దద్దరిల్లింది. కార్యకర్తలు చల్లా అభిమానులు నృత్యాలు కేరింతలతో హోరెత్తించారు. అభిమానులు ప్రజలు పార్టీ శ్రేణులు వెంట రాగా సిఎన్ ఆర్ అట్ట హాసంగా నామినేషన్ వేశారు.

prajamantalau daily pages (09-11)_times of varha main (13-2).qxd 11/10/2023 5:51 AM Page 7



## గిల్‌తో డేటింగా..అబ్బే నేను కాదే


**సారా అలీఖాన్ చిలిపి సమాధానం**



ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు, నటుడు కరణ్ జోహార్ తన షో 'కాఫీ విత్ కరణ్' ఇంకో సీజన్ మొదలెట్టారు. ఇది డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రసారం అవుతోంది. ఈవారం అతని షోలో సారా అలీఖాన్ , అనన్యా పాండే సందడి చేశారు. అయితే ఈ షో ప్రోమో ఒకటి విడుదల చేశారు. అందులో కరణ్ జోహార్ కొన్ని ప్రశ్నలు సరదాగా అడిగాడు, దానికి సమాధానం కూడా వాళ్లిద్దరూ అంతే సరదాగా, చలాకీగా చెప్పుకొచ్చారు. సారా, నువ్వు ప్రముఖ క్రికెటర్ శుభ్ మన్ గిల్ తో డేటింగ్ లో ఉన్నావా, వార్తలు వస్తున్నాయి అని కరణ్ జోహార్ సారా అలీఖాన్ ని అడిగినప్పుడు ఆమె నవ్వుతూ, నేను ఆ సారా ని కాదు అని చెప్పింది. 'ప్రపంచం మొత్తం రాంగ్ సారా వెనకాల పడుతోంది, మీరందరూ చాలా తప్పుగా అర్థం చేసుకుంటున్నారు,' అని చెప్పింది సారా అలీ ఖాన్. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్ డేటింగ్ చేస్తున్న విషయం వార్తల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అందుకే ఈ ప్రశ్న కరణ్ కావాలనే సారా అలీ ఖాన్ ని అడిగినట్టుగా తెలుస్తోంది. దానికి సమాధానం కూడా అంతే సరదాగా సారా అలీఖాన్ చెప్పింది. అలాగే ఇంకొక నటీమణి అనన్యా పాండే కూడా ఈ షోలో సారా అలీఖాన్ తో వచ్చింది. ఆమె ఆదిత్య రాయ్ కపూర్ ని డేటింగ్ చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. దాని మీద కరణ్ పరోక్షంగా అడిగితే, ఆమె కూడా అదే పద్ధతిలో ఆదిత్య రాయ్ కపూర్ గురించి చెప్పకనే చెప్పింది. ఇలా ఈ ఇద్దరూ ఆ షోలో సందడి చేస్తూ, అల్లరి కూడా చేశారు. ఇంకా వారిద్దరి గురించి చాలా విషయాలు కరణ్ అడిగితే, వాళ్లిద్దరూ తమదైన రీతిలో సమాధానాలు చెప్పారు.

## చెప్ప వదిలేసినా..స్టెప్ప అదిరింది

**శ్రీవల్లి పాటలో అల్లు అర్జున్ నటరకు అమితాబ్ ఫిదా**





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందించిన సినిమా 'పుష్ప' మూవీలో శ్రీవల్లి పాట ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలోని శ్రీవల్లీ సాంగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచం మొత్తాన్ని ఒక ఊపు ఊపేసింది ఈ సాంగ్. అయితే తాజాగా శ్రీవల్లీ పాటపై బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. 14 ఏండ్లుగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌కు అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ షో 15 సీజన్ రీసెంట్‌గా ప్రసారమవుతోంది. తాజాగా జరిగిన ఓ ఎపిసోడ్ లో పుష్ప సినిమాపై ప్రశ్న రాగా.. ఆ ప్రశ్నకు అమితాబ్ సమాధానం ఇస్తూ.. అల్లు అర్జున్ నటించిన పుష్ప నిజంగా ఓ అద్భుతం, ఆ సినిమాలోని శ్రీవల్లీ పాట ఇండియా వైడ్ సూపర్ హిట్ అయ్యింది. ఇక ఆ సాంగ్‌లో అల్లు అర్జున్ చెప్పును వదిలేసే స్టెప్ ఒకటి ఉంటుంది. కేవలం చెప్పును వదిలేస్తే ఈ రేంజ్‌లో వైరల్ అవడం నేను మొదటి సారి చూశాను. ఆ పాట వచ్చాక చాలా మంది అదే స్టెపును వేశారు. అంటూ అమితాబ్ కేబీసీ షోలో తెలిపారు. ప్రస్తుతం అమితాబ్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేవలం చెప్పు వదిలేస్తే ఈ రేంజ్ లో వైరల్ అవడం అనేది నేను మొదటి సారి చూస్తున్నా.. అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు అమితాబ్. ప్రస్తుతం అమితాబ్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్లు అర్జున్ పై అమితాబ్ చేసిన ఈ కామెంట్స్ కు ఆయన ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేస్తా

**బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

**హుస్నాబాద నవంబర్( ప్రజా మంటలు) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ హమాలి సంఘం కార్మికులను కలిసి బీసీ సంఘాలు రైతు సంఘాలు కార్మిక సంఘం పక్షాన ఎన్నిక ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని తెలపడం జరిగింది. నేను హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.గతంలో రైతు వ్యతిరేక చట్టాలుకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై ఎన్నో ధర్నాలు చేశాం. కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. . కొందరు ఇవాళ పోటీ చేయడానికి వచ్చారు. కానీ వారు ఓడి పోగానే స్థానికంగా ఉండరు. మళ్లీ మీమే సమస్యల కొరకు పోరాడుతాం. సంక్షేమ పథకాల ముసుగులో బీసీ ఎస్సీ ఎస్టీలనుమైనారిటీలను బలహీన వర్గాలను ఇన్ని రోజులు దగా చేసి??ఇప్పుడు అడ్డగోలుగా ఇది చేస్తావని అది చేస్తావని ప్రచారం చేసుకుంటున్నారు.

# అల్లు స్థాయికి తగ్గరీతిలో పుష్ప-2

**అవార్డుతో ప్రత్యేక శ్రద్ధ పెట్టిన డైరెక్టర్**


సూపర్‌సక్సెస్ చిత్రం పుష్ప'కు కొనసాగింపుగా పుష్ప-2 చిత్రం తెరకెక్కుతున్నది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం సాధించిన విజయంతో దానికి రెట్టింపు 'పుష్ప-2' ఉండేలా దర్శకుడు సుకుమార్ శ్రద్ధ తీసుకుంటున్నారు. అంతే కాదు.. ఈ చిత్రంతో హీరో అల్లు అర్జున్ కి ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డ్ రావడం, తెలుగు చిత్ర పరిశ్రమకు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం ఇదే తొలిసారి కావడంతో బాధ్యత, ఒత్తిడి సుకుమార్‌పై మరింత పెరిగింది. దీంతో రెట్టింపు కష్టపడుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీ లో జరుగుతోంది. ఏ సినిమాకైనా పాట, ఫైట్ అంటే భారీతనం ఉండాల్సిందే! ఇక జాతర నేపథ్యంలో సాగే పాటంటే జాతరలో ఉన్నంత సందడి కనిపించాల్సిందే! ప్రస్తుతం'పుష్ప 2' సెట్‌లో అదే జరుగుతోంది. సుమారు వెయ్యిమంది డ్యాన్సర్లపై జాతర నేపథ్యంలో సాగే పాటను తెరకెక్కిస్తున్నారు. గణేశ్ ఆచార్య నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. నెల రోజులకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో పాటతోపాటు పోరాట ఘట్టం, కీలక సన్నివేశాల్ని కూడా తెరకెక్కించనున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప'కి దీటుగా ఉండేలా 'పుష్ప2' చిత్రాన్ని రూపొందించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. 2021లో విడుదలైన ఈ చిత్రం విడుదలై దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. భారతీయ బాక్సాఫీస్ వద్ద 350కోట్లకు పైగా వసూళ్లతో రికార్డులు సృష్టించింది. ఇక ఈ సినిమాకు గాను జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ పురస్కారాన్ని గెలుచుకొని సరికొత్త రికార్డు సృష్టించారు. 'పుష్ప' చిత్రంలో అసమాన అభినయానికిగాను ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన తొలి తెలుగు నటుడిగా నిలిచారు.



## సలార్ ట్రైలర్ కోసం అభిమాను ఆత్రుత

**ప్రభాస్‌తో డ్యాన్స్ చేయనున్న సిమ్రత్ కౌర్**

ప్రభాస్ హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సలార్' కోసం అభిమానులతోపాటు ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 28న విడుదల కావల్సిన ఈ చిత్రం పలు కారణాల చేత వాయిదా పడింది. డిసెంబర్ 22న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ఇటీవల మేకర్స్ ప్రకటించారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం ట్రైలర్‌ని డిసెంబర్ ఒకటో తేదిన విడుదల చేయనున్నట్లు సమాచారం. 'సలార్' ట్రైలర్ విడుదల విషయంలో ఎలాంటి వాయిదా లేదు. అలాగే సినిమా డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్ కోసం అందరూ సిద్ధంకండి అంటూ సమాచారం వస్తోంది. అయితే ఈ విషయంపై నిర్మాణ సంస్థ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ప్రశాంత నీల్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రుతీహాసన్ కథానాయిక. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. మొదటి భాగం సలార్ సీజ్‌÷ర్‌ను ఈ ఏడాది కిస్మస్ పండుగ సందర్భంగా విడుదల చేస్తున్నారు. ఇక మరో విషయమేమంటే.. ఈ చిత్రంలో యంగ్ పంజాబీ బ్యూటీ సిమ్రత్ కౌర్ స్పెషల్ సాంగ్‌లో మెరువబోతుందన్న అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. బంగార్రాజులో కామియో రోల్‌లో మెరిసిన సిమ్రత్ కౌర్.. డర్టీ హరిలో కూడా నటించింది. ఈ ముద్దుగుమ్మ ప్రభాస్‌తో స్పెషల్ సాంగ్ చేస్తుందన్న వార్త ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అఫీషియల్ అప్‌డేట్ రావాల్సి ఉండగా.. తాజా వార్తతో అప్పుడే సిల్వర్ స్కీన్‌పై ప్రభాస్, సిమ్రత్ కౌర్ కాంబోను ఊహించేసుకుంటూ తెగ ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు ఫ్యాన్స్. కొరియోగ్రఫర్ రాజు సుందరం పర్యవేక్షణలో ఈ సాంగ్ ఉండనుంది. వెకేషన్ తర్వాత ఇటలీ నుంచి హైదరాబాద్ తిరిగొచ్చాడు ప్రభాస్. అయితే ఇంకా సాంగ్ షూట్‌లో జాయిన్ కావాల్సి ఉంది. కొరియోగ్రఫర్ రాజు సుందరం పర్యవేక్షణలో ఈ సాంగ్ ఉండనుంది. వెకేషన్ తర్వాత ఇటలీ నుంచి హైదరాబాద్ తిరిగొచ్చాడు ప్రభాస్. అయితే ఇంకా సాంగ్ షూట్‌లో జాయిన్ కావాల్సి ఉంది.మరోవైపు సలార్ స్పెషల్ సాంగ్.. ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా చిత్రం 'సలార్'.. సినిమా షూటింగ్ కూడా రామోజీ ఫిల్మ్‌సిటీలోనే జరుగుతోంది. సిమ్రత్‌కౌర్ తదితరులపై ఓ ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తున్నారు. రాజు సుందరం నృత్య దర్శకత్వం వహిస్తున్న ఈ పాట అదిరిపోయేలా ఉంటుందని చిత్ర వర్గాల నుంచి సమాచారం.




# మంగళవారంలో మత్తెక్కించనున్న పాయల్ రాజ్‌పూత్

'ఆర్ఎక్స్ 100' చిత్రంతో పాపులరైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం సాధించడంతో పాటు.. అందులో హీరోయిన్‌గా ఒక డేరింగ్ రోల్ చేసిన పాయల్ రాజ్ పుత్ కూడా సెన్సేషన్‌గా నిలిచింది. ఈ చిత్రం తర్వాత పాయల్ కు చాలా అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మరోసారి దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో నటిస్తోంది పాయల్. పాయల్ లీడ్ రోల్ లో దర్శకుడు అజయ్ భూపతి రూపొందించిన చిత్రం 'మంగళవారం'. నందితా శ్వేత, అజయ్ ఘోష్, దివ్యా పిళ్లై తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలో పాయల్ చేసిన పాత్ర పై ఓ ఆసక్తికరమైన విషయం తెలుస్తోంది.ఇందులో పాయల్ నింఫోమానియాక్ కండీషన్ వున్న పాత్రలో కనిపిస్తుందని సమాచారం. నింఫోమానియాక్ అంటే.. శృంగార కోరికలను అదుపు చేయలేని స్థితి. ఈ పాత్ర చాలా బోల్డ్ గా వుంటుందని, కథలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ లో కొన్ని బోల్డ్ సీన్లు వున్న సంగతి తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100' తర్వాత పాయల్- అజయ్ భూపతి కాంబోలో తెరకెక్కిన చిత్రం కావడంతో 'మంగళవారం'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నెల 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.









## గురువారం జగిత్యాలలో నామినేషన్లు

**జగిత్యాల నవంబర్ (ప్రజా మంటలు)**

జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ ఎన్నికలకు గాను గురువారం మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలు కాగా బా రాస అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థిగా సాంబారి ప్రశాంత్ కుమార్ బి యు యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా బొల్లం సతీష్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా కోటగిరి మోహన్‌ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా దుబ్బచైతన్య రెండవ సెట్‌గోపి చంద్రయ్య స్వతంత్ర అభ్యర్థిగా ?విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భూక్యానందుబిజెపి అభ్యర్థిగా బండారి శ్రావణి తరఫున డాక్టర్ భోగ ప్రవీణ్ రెండవ సెట్ అందజేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com